సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప / అన్నమయ్య
16 మంగళవారం, ఏప్రిల్ 2024 పేజీలు: 08

# వెన్నుపోటు రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ చంద్రబాబు

## వైయస్సాఆర్సీపి రాష్ట్ర అధికార ప్రతినిధి రమేష్ కుమార్ రెడ్డి




కడప సిటి, మేజర్‌న్యూస్ : వెన్ను పోటు,నీచ రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్‌గా చంద్రబాబు మారిపోయాడని వైఎస్సార్ కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి రమేష్ కుమార్ రెడ్డి అన్నారు. కడప నగరంలోని వైఎస్ఆర్సిపి జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వ్యవస్థలను తనకు ఎలా కావాలంటే అలా అనుకూలంగా మార్చుకోగల అవకాశ వాది చంద్రబాబని దుయ్యబట్టారు గతంలో లక్ష్మీ పార్వతిని బూచిగా చూపి టీడీపీని కబ్జాచేశాడని విమర్శించారు. ఎన్నికలు వచ్చిన ప్రతి సారి కూటములతో జతకట్టడం తప్పా ఆయనకు ఒంటరిగా పోటీ చేసే సత్తాలేదని చెప్పారు. కుట్ర రాజకీయాలు ఎలా చెయ్యాలో చంద్రబాబుకు బాగా తెలుసని తెలిపారు. షర్మిల మాట్లాడుతున్న ఆరోపణలు చంద్రబాబు రాసిచ్చిన స్క్రిప్టేనని ఆరోపించారు. తనకున్న ఎల్లో మీడియా ద్వారా అబద్దాలను నిజం చేయాలనే కుటిల రాజకీయాలకు చంద్రబాబు ప్రయత్నం చేస్తుంటాడని ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్, ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డిల పైబురద

# విజయం కోసం కుటుంబ సమేతంగా

**రైల్వే కోడూరులో తీవ్రంగా శ్రమిస్తున్న ముక్కా కుటుంబం**
**జనసేన అభ్యర్థి గెలుపు కోసం గ్రామాల బాట**
**విజయం ప్రతిష్టాత్మకం అంటున్న ముక్కా రూపానంద రెడ్డి**
**నియోజకవర్గాన్ని చుట్టి వేస్తున్న కూటమి నాయకులు**



8 లో

ఆ నియోజకవర్గంలో గెలుపు ఎంత ప్రతిష్టాత్మకమంటే మొత్తం కుటుంబం తీవ్రంగా శ్రమిస్తూ తమ అభ్యర్థిని ఎలాగైనా గెలిపించుకోవాలని మండుటెండను కూడా లెక్కచేయకుండా గ్రామాల బాటపడుతున్నారు. కుటుంబంలోని ప్రతి సభ్యుడు తమపై నమ్మకంతో అభ్యర్థి గెలుపు బాధ్యతలు అప్పగించడంతో పురుషులు మహిళలు అనే తేడా లేకుండా ప్రజల్లోకి వెళ్లి తమ అభ్యర్థికి ఓటు వేయాలని విజయం కోసం కుటుంబ సమేతంగా ప్రజల మన్ననలు పొందేందుకు ప్రయత్నిస్తున్నారు. అది ఎవరు అనుకుంటున్నారా ముక్కా రూపానంద రెడ్డి కుటుంబం. తమకు అత్యంత నమ్మకస్తుడైన జనసేన అభ్యర్థి గెలుపు కోసం వారు పడుతున్న శ్రమ, చేస్తున్న కృషి అభినందనీయమని పలువురు ప్రశంసిస్తున్నారు.

# ఆదరించండి అభివృద్ధి చేస్తా..

**అనుభవం ఉంది అవగాహన ఉంది,,,**
**సమస్యలు పరిష్కరించే శక్తి ఉంది**
**ప్రజల ఆశీస్సుల కోసం వచ్చా,,**
**రాజంపేట తెలుగుదేశం పార్టీ అభ్యర్థి**
**సుగవాసి బాలసుబ్రమణ్యం**



సిద్ధవటం, మేజర్‌న్యూస్ : పెద్ద మనసుతో ప్రజల ఆశీర్వదిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని, సమస్యలపై అవగాహన ఉందని, తమ కుటుంబానికి పాలించిన అనుభవం ఉందని, ఇచ్చిన మాట తప్పకుండా ప్రతి మాటను నిలబెట్టుకుంటానని రాజంపేట టిడిపి అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం తెలియజేశారు. సోమవారం సిద్ధవటం మండలంలో రాజంపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం జంగాలపల్లి గ్రామపంచాయతీ, వెలుగు పల్లి, కమ్మపాలెం జంగాలపల్లి గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం, ఏడాది ఉచితంగా గ్యాస్ సిలిండర్లు ప్రతి గృహానికి పంపిణీ చేస్తామని,అర్హులైన వారికి నెలకు4వేలు పింఛను మంజూరు చేస్తామని, దివ్యాంగులకు 6 వేలు పెన్షన్ మంజూరు చేస్తామని, రాష్ట్రంలో ఉన్న మహిళలకు18 సంవత్సరాలు నిండిన మహిళలకు నెలకు రూ.1500 మంజూరు చేస్తామని, తల్లికి వందనం పథకం కింద ఒక్కో బిడ్డకు రూ.15వేలు రూపాయలు మంజూరు చేస్తామని, నిరుద్యోగ భృతి నెలకు 3వేలు రూపాయలు, రైతన్నలకుప్రతి ఏడాది రూ.2వేలు ఖాతాలో జమ అవుతుందని తెలియజేశారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకే సాధ్యమవుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్యతలు చేపడితే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది అని, ఎన్డీఏ కూటమికి మద్దతు తెలపాలని తెలియజేశారు. ప్రచార కార్యక్రమంలో మహిళలు అడుగడుగునా మంగళ హారతులు ఇస్తూ స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల ప్రెసిడెంట్ దారపునేని శ్రీరాములు నాయుడు, సింగిల్ విండో అధ్యక్షులు జ్యోతి జగదీశ్వర్ రెడ్డి రాజంపేట



6లో

# గెలుపే లక్ష్యంగా
# 'బొజ్జ' విస్తృత ప్రచారం



బద్వేల్, మేజర్‌న్యూస్: టిడిపి బిజెపి జనసేన నేతలతో విస్తృత సమావేశాలు వైసీపీ నుంచి చేరికలపై ప్రత్యేక దృష్టి పెడుతున్న రోషన్న అధికార పార్టీపై ప్రజా వ్యతిరేకత కూటమి పార్టీలైన టిడిపి బిజెపి జనసేనలా క్షేత్రస్థాయి నాయకుల కార్యకర్తల సమన్వయం వంటి అంశాలు తనను గెలుపు తీరం చేరుస్తాయని బలంగా విశ్వసిస్తున్నా ఉమ్మడి అభ్యర్థి బొజ్జ రోషన్న ప్రచారంలో తన దైన శైలిలో ముందుకు సాగుతున్నారు అభ్యర్థిగా ప్రస్తుతం బరిలో నిలిచిన రోషన్న ప్రధానంగా టిడిపి పార్టీ క్యాడర్ కు జనసేనకు మద్దతునిస్తున్న బలిజ సామాజిక వర్గ ఓట్లను ఎస్సీ సామాజిక వర్గంలోని ఓటర్లపై ప్రత్యేకమైన దృష్టి సారించడంవల్ల గణనీయంగా ఓట్లు రాబట్టుకోవచ్చనే వ్యూహంతో ముందుకు సాగుతున్నాడు తాను మాత్రమే కాకుండా భార్య కుటుంబ సభ్యులు సైతం ప్రచార పర్వంలో ముమ్మరంగా ముందుకు సాగుతూ ఉండడం ఆయనకు లాబించే అంశం కూటమిలో భాగంగా బిజెపి అభ్యర్థిగా నిలిచిన ఎంతో కాలంగా తెలుగుదేశం పార్టీకి అండగా ఉన్న మైనార్టీలు బీసీల ఓట్లను రాబట్టుకునేందుకు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ఆమె కుమారుడు

6లో

# ఒక్క అవకాశం ఇవ్వండి అండగా ఉంటూ అభివృద్ధి చేస్తా

## పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి



చెన్నూరు, మేజర్‌న్యూస్: టీడీపీ ఎమ్మెల్యేగా ఒక్కసారి అవకాశం ఇవ్వాలని మీ కష్టల్లో అండగా ఉంటూ గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని కమలాపురం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి శివాలపల్లి గ్రామ ప్రజలను కోరారు. సోమవారం మండలంలోని శివాలపల్లి గ్రామ పంచాయతీలో సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ప్రచారానికి విచ్చేసిన చైతన్య రెడ్డికి స్థానిక నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ప్రతి ఇంటింటికీ తిరిగి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోపై ఎన్నికల ప్రచారం చేశారు.అంతేకాకుండా చంద్రబాబు నాయుడు సీఎం అయ్యాక టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత ఆరు పథకాల అమలు ద్వారా ఒక్కో కుటుంబానికి ఎంతెంత లబ్ది చెందుతుందో వివరించారు.ప్రతి నివాసానికి వెళ్లి ప్రజలతో ఆప్యాయంగా మాట్లాడి టీడీపీ ప్రభుత్వం వస్తేనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యం అవుతుందని తెలియజేస్తూ రాబోయే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి సాగనంపాలని టీడీపీ సైకిల్ గుర్తుకు ఓటువేసి కమలాపురం నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఒక్కసారి ఆశీర్వదించి ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించాలని ప్రజలను అభ్యర్థించారు.వైసీపీ పాలనలో ఇక్కడి ఎమ్మెల్యే అభివృద్ధి చేసిందేమీ లేదని వివరించారు. తనకు సూటిగా మాట్లాడడం ఒకటే వస్తుందని మాట చెప్తే కచ్చితంగా నెరవేరుస్తానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు విజయ భాస్కర్ రెడ్డి,ఇందిరెడ్డి శివారెడ్డి, ముమ్మడి లక్ష్మీకర్ రెడ్డి, పర్వత రెడ్డి, ఆవుల పవన్‌కుమార్ రెడ్డి, గుమ్మల మల్లికార్జున రెడ్డి, మన్నూరు అక్బర్, రాంప్రసాద్, శివ, జయరాజు, అన్ని గ్రామాల టీడీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బలిజ,కాపులను మోసం చేసిన వైకాపాను చిత్తుగా ఓడించండి




**రాష్ట్ర భవిష్యత్తు కోసం కూటమి అభ్యర్థులను గెలిపించండి**

**కాపు సామాజిక వర్గం నాయకులు వంగవీటి రాధ**

మదనపల్లె,మేజర్ న్యూస్ : బలిజ,కాపులను మోసం చేసిన వైకాపాను చిత్తుగా ఓడించాలని, రాష్ట్ర భవిష్యత్తు కోసం కూటమి అభ్యర్థులను గెలిపించాలని కాపు సామాజిక వర్గం నాయకులు వంగవీటి రాధ ప్రశ్నించారు. సోమవారం స్థానిక సిఎస్ఐ కమ్యూనిటీ హాల్ నందు జనసేన పార్టీ నాయకులు శ్రీరామ రామాంజనేయులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి కాపు సామా జిక వర్గ నాయకులు వంగవీటి రంగా కుమారులు వంగ వీటి రాధా హాజరయ్యారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తు ప్రజల చేతుల్లోనే ఉందని పిలుపునిచ్చారు. సంక్షేమ పథకాల పేరుతో గొప్పలు చెప్పు కున్న వైకాపా మరో వైపు నిత్యవసల ధరల పెరుగుదలను మహిళలు గుర్తించాలన్నారు.ఎన్నికల్లో టిడిపి జనసేన బిజెపి కూటమి విజయం సాధిస్తే అది ప్రజా విజయ మవుతుందని ప్రక టించారు. వైఎస్సార్సీపి పాలనలో రాయల సీమ ప్రజలకు అన్యాయం జరిగిందని విమర్శించారు. దీనిపై జగన్మోహన్ రెడ్డి ముఖ్యమా ప్రజల అభివృద్ధి ముఖ్యమా అనేది ఆలోచించాలని కోరారు.మేమంతా సిద్ధం బస్సుయాత్రలో జగన్మోహన్ రెడ్డిపై దాడి విషయంపై సందే హాలు వ్యక్తం చేశారు.తమ ప్రాంత ప్రజలు దొడ్డిదారులు దాడి చేయరని, ఎన్నికల కమిషన్ దీనిపై స్పందించి బాధ్యు లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కావున మేలో జరగబోవు సార్వత్రిక ఎన్నికల్లో మదనపల్లి నియో జకవర్గ ఉమ్మడి పార్టీల టిడిపి శాసనసభ అభ్యర్థిగా షాజ హాన్ బాషాను, రాజంపేట పార్లమెంట్ అభ్యర్థిగా నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరారు. జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు మాట్లాడుతూ కాపులంతా ఐక్య మత్యాన్ని చాటి చెబుతూ ఎన్నికల్లో కూటమి పార్టీల అభ్యర్థులను గెలిపించుకుంటేనే భవిష్యత్తు ఉంటుం దన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి షాజాన్‌భాష మాట్లాడుతూ వైఎస్ ఆర్సిపి పాలనలో సహజ వనరుల దోపిడీ భూకబ్జా లకు అంతేలేకుండా పోయాయన్నారు. కార్యక్రమంలో నాయ కులు శ్రీరామ్ చినబాబు, శివరాం రాయల్, రత్న మ్మ, కత్తి లక్ష్మన్న,విద్యాసాగర్,ఆంజనేయులు,ప్రసాద్‌రాయల్, మోహన్, పూల మురళి, ఎస్.ఏ. మస్తాన్, అడపా సురేంద్ర,బ్యాంక్ రమణ,కాపు సామాజిక వర్గం నాయ కులు ప్రజలు పాల్గొన్నారు.

# ఇంటింటి ప్రచారంలో టిడిపికి అపూర్వ స్పందన

## రాంప్రసాద్‌రెడ్డికి ప్రజల నీరాజనం

రామాపురం మేజర్ న్యూస్: మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని రామాపురం మండలంలో టిడిపి కార్య కర్తలు ప్రజలు నాయకులు నుంచి అపూర్వ స్పందన వస్తోందని రాయచోటి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. మండలంలోని నీలకంఠరావు పేట. నల్లగుట్టపల్లి పంచాయతీలోని కొత్తపల్లి. కసిరెడ్డిగారిపల్లి పంచాయతీలోని హరిజనవాడ. గువ్వల చెరువు పంచాయతీలోని రెడ్డివారి పల్లి గువ్వలచెరువు. గ్రామాలలో సోమవారం టిడిపి నాయకులు కార్యకర్తల తో కలసి ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామాలలో ఆయ నకు పూలమాలలతో మహిళలు ప్రజలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటి ప్రచారంలో మాట్లాడుతూ తాము రాయచోటి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నాను. తమను టిడిపి పార్టీకి ఓట్లు వేసి గెలిపిస్తే నియోజకవర్గం అంతా అభివృద్ధి చేసి చూపిస్తానని ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.



### 60 కుటుంబాలు వైసీపీ నుంచి టిడిపిలో చేరిక

మండలంలోని నల్లగుట్టపల్లి పంచాయతీ కొత్తపల్లి హరిజనవాడ నీలకటరావుపేట గువ్వల చెరువు గ్రామాల లో రాయచోటి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మండీపల్లి రాంప్రసాద్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అందులో భాగంగా 4. గ్రామాలలో60. కుటుంబాలు వైసీపీ నుంచి టిడిపిలో చేరారు. కార్యక్రమమలో టిడిపి నాయ కులు బాలిసేట్టి చంద్రమౌళి చిట్టి రెడ్డయ్య ఏనుగుల సుధాకర్. చిన్నప్ప. ఈశ్వరయ్య. అజీమ్ శుభహాన్ శంషాబాద్ హరిప్రసాద్ జై చంద్ర. నియాజ్. సైయాద్ పీర్. ఇలియాజ్. పాపయ్య. ధనుంజయ. షాక్ అబ్బు. ఆవుల వెంకట రమణ. రామకృష్ణ. జయచంద్ర. మూర్తిజ్. మహ్మద్ గౌస్. మహమ్మద్ అలీ. సద్దాం. అక్రమ్. రెడ్డయ్య .రిటైర్డ్ ఏఎస్ఐ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి కార్యాలయం ప్రారంభోత్సవం



ములకలచెరువు, మేజర్ న్యూస్, ఏప్రిల్15: ములకల చెరువు మండల కేంద్రంలో సోమవారం భారతీయ జనతా పార్టీ కార్యాలయం జిల్లా అధ్యక్షుడు సాయి లోకేష్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి పార్లమెంట్ ఎన్నికలు ఇన్చార్జి సురేష్ రెడ్డి,జిల్లా ఇన్చార్జ్ చంద్రమౌళి, సీనియర్ నాయకులు చల్లపల్లి నరసింహా రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా సాయి లోకేష్ మాట్లా డుతూ త్వరలో జరగబోవు పార్లమెంట్ ఎన్నికల దృష్టి రాజపేట పార్లమెంట్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా పోటీ చేయుచున్నా కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం మరియు ఎన్డీఏ అభ్యర్థుల గెలుపు కోసం కార్యాలయం ప్రారంభించినట్లు తెలిపారు. మే 13వ తేదీ జరుగు ఎన్నికల్లో రాజంపేట పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డిని ఎన్డీఏ అభ్యర్థులు గెలుపు కోసం కార్యకర్తలందరూ సమన్వయంతో పనిచేసి బూతులు వారీగా విభజన చేసుకొని పని చేయాలని అన్నారు. నియోజకవర్గంలోని 236 బూతులను 40 శక్తి కేంద్రాలుగా విభజించి ఒక్కొక్క శక్తి కేంద్రం ఇన్చార్జిగా సీనియర్ నాయకులు నియమించి బూత్‌కు పది మంది చొప్పున కార్యకర్తలు ఏర్పాటు చేసి అన్నింటికి ప్రచారం చేయాలని తెలిపారు. సీనియర్ కార్యకర్తలు అందరితో కలిసి పనిచేయాలని సూచించారు. బూతులు వారిగా11 మంది చొప్పున అందరూ కమిటీగా ఏర్పడి ప్రచారం చేయాలని ఆదేశించారు. వచ్చే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కిరణ్‌కుమార్ రెడ్డి ఎన్డీఏ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర సహకార సెల్ కన్వీనర్ బి గోపాల్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రశాం త్, ఆకుల కృష్ణమూర్తి,అసెంబ్లీ కన్వీనర్ ఎ మంగరాజు, కోక్ కన్వీనర్ శంకర్ రెడ్డి, మండల అధ్యక్షుడు పివి జయరామిరెడ్డి, కార్యము శంకర, రామదాసు, భాస్కర్‌రెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్, జిల్లా కార్యదర్శి శివన్న, సీనియర్ నాయకులు వెంకట్ నారాయణ, స్టేట్ కౌన్సిల్ సభ్యులు చింతల సింగర మూర్తి పీజియన్ మోర్చా నాయకుడు కావేరి రవీంద్ర కిసాన్ మోర్చా నాయ కుడు వెంకట్ నారాయణ, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు పిల్ల స్వామి నాయక్, నాగేష్, శివ, గిరిజన మెరచ రాష్ట్ర కో కన్వీనర్ కావేడి రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలే మమ్మల్ని గెలిపిస్తాయి

## మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ రమణారెడ్డి



గోపవరం మేజర్ న్యూస్: ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి ఆధ్వర్యంలో గోపవరం మండలం బేతాయ పల్లె పంచాయతీ పి.పి. కుంట హరిజనవాడ-2 లో గ్రా మంలో నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త రమణా రెడ్డి "ప్రజా దీవెన" కార్యక్రమం నిర్వహిస్తూ ప్రతి గడప గడపకూ వెళ్లి ప్రతి ఒక్కరిని మర్యాదపూర్వకంగా కలిసి వారి అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తు పై వేసి ఎమ్మెల్యే అభ్యర్థురాలు సుధమ్మని ఎంపీ అభ్యర్థి అవినాష్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. జగనన్న ముఖ్యమంత్రి అయ్యాక మన ఇంటి దగ్గరకే సంక్షేమ పథకాలు అందేలా సచివాలయ, వాలంటీర్ వ్యవస్థను ఏర్పాటుచేశారు.దీనివల్ల లంచాలకు తావు లేకుండా.. గంటల తరబడి కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా పోయింది. కానీ పెత్తం దార్ల పక్షాన నిలిచే చంద్రబాబు అధికారంలోకి వస్తే ఈ రెండు వ్యవస్థల ను రద్దు చేస్తారని తెలియజేస్తున్నాను. మీకు ఏ సమస్య వచ్చినా ఎప్పుడూ అండగా ఉండే నేను భవిష్యత్తులోనూ మరింత అండగా ఉంటానని హామీ ఇస్తున్నాను. కార్యక్రమంలో మల్లికార్జున్ రెడ్డి, మల్లంకొండ చైర్మన్ గోవింద రెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సిద్దు వెంకటసుబ్బారెడ్డి, సింగల్ విండో చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, గాజులపల్లి హరికృష్ణ రెడ్డి, సర్పంచ్ శ్రీనాథ్, జేఏసీ కన్వీనర్ పుల్లయ్య, కుప్పాల శ్రీరాములు, జిల్లా కార్యదర్శి యూత్ కార్యదర్శి నరసింహా రెడ్డి, ఏపీ ఐఐసీ స్టేట్ డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి, రవీంద్రారెడ్డి, చెంచి రెడ్డి, రవీంద్ర నాయుడు, గంగనపల్లి గంట రమణారెడ్డి, అక్కల్ రెడ్డి పల్లె రామ్మోహన్ రెడ్డి, సచివాలయం కన్వీనర్ మల్లేష్ పాల్గొన్నారు

### బీసీ బాలికల ప్రాణాలతో చెలగాటమాడిన

# అధికారులపై చర్యలు తీసుకోవాలి



పాడుబడిన భవనాలలో బీసీ బాలికల ప్రాణాలతో చెలగాట మాడిన బీసీ వెల్ఫేర్ అధికారులపై చర్యలు తీసుకోవాలని లేకుంటే ఆందోళన చేస్తామని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి కృష్ణయ్య, నియోజకవర్గం అధ్యక్షుడు పాణ్యం సుబ్బరాయుడు, చైతన్య మహిళా సంఘం కన్వీనర్ పద్మ, విద్యార్థి శక్తి కన్వీనర్ హరిత, మహిళా శక్తి కన్వీనర్ వడ్ల లక్ష్మీదేవిలు హెచ్చరించారు. సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద బీసీ వెల్ఫేర్ అధికారులపై చర్యలు తీసుకోవా లని నిరసన తెలిపారు. అనంతరం తాసిల్దార్ విద్యాసాగర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దశాబ్ద కాలంగా పాడు బడిన ప్రవేట్ బిల్డింగ్లో బీసీ బాలికల వసతి గృహం నిర్వహించడం వారి పట్ల ప్రభుత్వం వివక్షత పాటించడమే అన్నారు .జగన్ ప్రభుత్వం నాడు నేడులో భాగంగా బీసీ బాలికల హాస్టల్ భవనాలు ఎందుకు నిర్మించలేదన్నారు. ఇది బీసీ బాలిక విద్య పట్ల ప్రభుత్వం వివక్షత తప్ప మరొకటి కాదన్నారు. గతంలో బీసీ బాలురు ఈ భవనాలో ఉండలేక ఖాళీ చేస్తే అదే భవనాల్లో బీసీ జిల్లా ఉన్నతాధికారి భవన యజమానితో లాలూచీపడి బాలికల హాస్టల్ అందుదలో నిర్వ హించి బాలికల ప్రాణాలతో చెలగాటమాడారన్నారు. ఈ హాస్టల్లో బాలికలను తల్లిదండ్రులు చేర్పించలేక విద్యకు దూరమవుతున్నారన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పక్కా బీసీ వసతి గృహాలు నిర్మించాలన్నారు. కార్యక్రమంలో మహిళా సంఘం సభ్యురాలు జింక భాగ్యమ్మ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడుమాదిసెట్టి ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజల సమస్యలపై అప్రమత్తంగా ఉండండి : ఎంపీడీవో

తంబళ్లపల్లె, మేజర్ న్యూస్, ఏప్రిల్ 15: తంబళ్లపల్లె మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది ప్రజల సమస్యలపై ఎప్పటి కప్పుడు అప్రమతంగా ఉండాలని ఎంపీడీవో కృష్ణమూర్తి హెచ్చరించారు. సోమ వారం కార్యదర్శులు, సచివాలయ సిబ్బందితో ఆయన సమీక్ష నిర్వహించారు. సచివాలయ పరిధిలోని పంచాయతీ గ్రామాలలో ముఖ్యంగా తాగునీరు సమ స్యపై దృష్టి సారించాలని నిత్యం క్షేత్రస్థాయిలో తాగునీటి సమస్యపై స్పం దించాలని సూచించారు. ఎన్నికలు సమీపిస్తున్న దృశ్య ఎన్నికల నియమావళి తప్పక పాటించాలని ప్రతి అధికారి నిష్పక్షపాతంగా వ్యవహరించి ప్రతి సమస్యను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు. ఈ సమీక్షలో ఈఓఆర్డి దిలీప్‌కుమార్ నాయక్, రాజశేఖర్ నాయక్, కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు నరసింహులు, మండలంలోని కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# టీవీఎస్ షోరూం అధినేత మృతి



బద్వేలు మేజర్ న్యూస్: బద్వేలు పట్టణంలోని మైదుకూరు రోడ్ లో ఉన్న టీవీఎస్ షోరూం అధినేత జయ సుబ్బారెడ్డి (45) సోమవారం రోడ్డు ప్రమా దంలో మృతి చెందారు. కడప నుండి మైదుకూరు మీదుగా బద్వేలుకు వస్తున్న సందర్భంలో జయసుబ్బారెడ్డి ఆయన భార్య ప్రయాణిస్తున్న కారు నంది పల్లె దొడ్ల డైరీ సమీపాన ఉన్న మామిడి తోట వద్ద రోడ్డు ప్రమాదానికి గురి కావడంతో తీవ్రంగా గాయపడ్డాడు గాయాలతో ఉన్న జయసుబ్బారెడ్డిని కడప రిమ్స్ హాస్పిటల్ కు తరలించగా మృతి చెందినట్లు తెలిసింది వీరు ప్రయా ణిస్తున్న కారును రహదారి విస్తరణ పనుల కోసం మట్టిని తరలిస్తున్న టిప్పర్ వాహనం ఢీకొనడంతో కారు ముందు భాగం నుజ్జు నుజ్జు అయింది స్వల్పంగా గాయపడిన జయ సుబ్బారెడ్డి భార్య ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు సమాచారం పట్టణంలో ద్విచక్ర వాహనాల విక్రయా లను అధికం చేసిన టీవీఎస్ షోరూం యజమానిగా స్థానికులకు జయ సుబ్బారెడ్డి చిర పరిచయం వివాదారహితుడిగా అందరిని చిరునవ్వుతో పలక రించే జయ సుబ్బారెడ్డి మృతి తమను ఎంతగానో కలచివేసిందని సన్నిహితులు చెప్పుకుంటున్నారు.

## ఉత్సవాలకు సిద్ధమవుతున్న ఏకశిలా విగ్రహ ఆలయం



ఖాజీపేట మేజర్ న్యూస్: ఖాజీపేట మండల పరిధిలోని కూనవారిపల్లె పంచా యితీలో గల పిచ్చపాటిపల్లి గ్రా మంలో వెలసిన ఏకశిలా విగ్రహ శ్రీ కోదండ రామస్వామి దేవాలయంలో శ్రీరామ నవమి సందర్భంగా ఉత్సవాలకు ఏర్పా టు చేస్తున్నారు. ప్రతి సంవత్సరం జరిగే విధంగానే బుధవారం శ్రీరామ నవమి సందర్భంగా సీతా రాముల కళ్యాణోత్సవం, అన్నదాన కార్య క్రమంతో పాటు ఉత్సవ విగ్రహాలతో గ్రామోత్సవం తదితర కార్యక్రమాలు నిర్వహించ నున్నట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామంలో గల శ్రీ కోదండరామస్వామి విగ్రహము ఏకశిలా విగ్రహం అని ఈ విగ్రహంలో సీతా, రామ లక్ష్మణ, భరత, శత్రుఘ్న, ఆంజనేయ స్వామి ప్రతిమలు ఏర్పాటు చేశారని ఈ విగ్ర హం పట్టు వస్త్రాల అలంకరణతో స్వామివారిని దర్శిస్తే కనులు పండుగ ఉంటుందన్నారు. ఈ విగ్రహం జనమేజయుని కాలం నాటిదని గతంలో గ్రామంలోని పెద్దలు తెలిపారని ఇటువంటి విగ్రహం ఉమ్మడి రాష్ట్ర పరిధిలో ఎక్కడ ఉన్నట్లు సమాచారం లేదని పేర్కొన్నారు. శ్రీరామనవమి సందర్భంగా చేసే పూజా కార్యక్రమాలలో అన్నదానంలో భక్తులందరూ విరివిగా పాల్గొని స్వామి వారి ఆశీస్సులు అందుకోవాలని గ్రామస్తులు కోరారు.

## వంగవీటి రాధాకు స్వాగతం పలికిన షాజహాన్ బాషా



మదనపల్లె,మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా, మదనపల్లి పట్టణంలో సోమవారం బలిజ సామాజిక సంఘం నాయకులు, జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు ఏర్పాటు చేసిన సమావేశానికి కాపు సామాజిక వర్గం నాయకులు వంగవీటి రాధా ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ నేపథ్యంలో ముందుగా కాశీరావుపేట వద్ద మదనపల్లె నియోజకవర్గం ఉమ్మడి పార్టీల అభ్యర్థి షాజహాన్ బాషా ఆయనకి పూలమాలలు,శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా షాజహాన్ బాషా మాట్లాడుతూ వంగవీటి రాధా తండ్రి వంగవీటి మోహనరంగ మంచి పాలనుకు నిదర్శన మన్నారు. ఆయన వారసత్వాన్ని పుణికి పుచ్చుకున్న వంగవీటి రాధా కాపు సామాజిక వర్గంలో ఓ బలమైన నేతగా గుర్తింపు ఉందన్నారు.ఆయన ఈసారి కూటమి అభ్యర్థులకు మద్దతు తెలపడం శుభసూచికమన్నారు.ఇది కూటమి గెలుపునకు సంకేతమన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు, జంగాల వెంకటరమణ,బీదం గురునాథ్ యాదవ్, కత్తి లక్ష్మన్న,బండి అమర తదితరులు పాల్గొన్నారు.

## జగన్‌పై దాడిని ఖండించిన గురువిరెడ్డి



సపాడు మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి పై దాడి విషయంలో ఎంతో కలత చెందానని కలసపాడు మండల వైసిపి నాయకుడు అంకన్న గారి గురువిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశాడు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పై మేమంతా సిద్ధం బస్సు యాత్ర నిర్వహిస్తుండగా సింగ్‌నగర్ వద్దకు రాగానే ఓ ఆగంతకుడు రాయి విసరగా ఎడమ కంటి మీద గాయ మైంది. ఈ దాడిని తీవ్రంగా ఖండించిన మండల వైసీపీ నాయకుడు అంకన్న గారి గురువు రెడ్డి ప్రజాస్వామ్యంలో వ్యక్తి గత దాడులు సబబు కాదని, రాజకీయంగా జగన్‌ను ఎదురుకొనడం చేతకాక ఇలాంటి దాడులకు టీడీపీ కుట్ర పనిందని మండల వైసీపీ నాయకుడు గురువురెడ్డి అన్నారు. ప్రజాస్వామ్యంలో వ్యక్తిగత దాడులు, దూషణలకు పోకుండ రాజకీయంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

## ఎన్నికల సీఎస్ఓగా
## వెలుగు ఉదయ్ మోహన్ రెడ్డి నియామకం



మదనపల్లె,మేజర్ న్యూస్ : మదనపల్లెలోని వెలుగు సంస్థకి రాయచోటి, అన్నమయ్య జిల్లా వృద్ధులు, దివ్యాంగులు ట్రాన్స్ జెండర్స్ సంక్షేమ శాఖ అధికారి శ్రీకృష్ణ కిషోర్,సూపరింటెండెంట్ శ్రీకాంత్, విచ్చేయగా వెలుగు సిబ్బంది ఆప్యాయంగా ఆహ్వానిం చారు. కృష్ణ కిషోర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎలక్షన్ కమిషన్ వారు డిస్ట్రిక్ట్ మానిటరింగ్ కమిటీ ఆన్ ఆక్సిస్సబుల్ ఎలక్షన్ సివిల్ సొసైటీ ఆర్గనైజేషన్ మెంబెర్ (సీఎస్ఓ) గా వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డిని ఎన్నుకోవడం గొప్ప విషయమని హర్షం వ్యక్తం చేశారు.ఈ ఎన్నికలలో వెలుగు సంస్థ ప్రాముఖ్యత ఎంతో కీలకమైందని, ప్రతి ఒక్కరికి ఓటు హక్కు వినియోగించుకునేలా అవగాహన కల్పిం చాలని, దానిలో భాగం గానే ఇక్కడికి స్వయంగా విచ్చేసి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలి పారు. ప్రజా స్వామ్యంలో ప్రతి పౌరుడు ముఖ్య పాత్ర వహిస్తారని,మన దేశం లో జరగబోయే అసెంబ్లీ,శాసనసభ ఎన్నికలలో ఓటు హక్కుని సద్వినియోగం చేసుకోవాలని, మన దేశం అతి పెద్ద ప్రజాస్వామిక దేశమన్నారు.అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వెలుగు సెక్రటరీ యం. ఉదయ మోహన్ రెడ్డి మాట్లాడుతూ మనకు త్వరలో ఎన్నికలు రాబోతు న్నాయని,దానిపై అవగాహన కల్పించడానికి,ప్రతి ఒక్కరు ఓటు హక్కు విని యోగించుకోవాలని, వీజిల్లా సీఎస్ఓగా నియమించినందుకు అన్నమయ్య జిల్లా కలెక్టరుకి, సంక్షేమ శాఖ అధికారి కృష్ణకిషోర్ కి, సూపరింటెండెంట్ శ్రీకాంతుకి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సంక్షేమశాఖ అధికారి కృష్ణ కిషోర్, సూపరింటెండెంట్ శ్రీకాంత్, వెలుగు సెక్రటరీ యం.ఉదయమోహన్‌రెడ్డి, వెలుగు కన్వీనర్ భాగ్యలక్ష్మి, వెలుగు ప్రిన్సిపాల్ లీనా కుమారి, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

## పుట్టా సమక్షంలో వైకాపా నుండి తెదేపాలో చేరిక



ఖాజీపేట మేజర్ న్యూస్: ఖాజీపేట మండలం మిడుతూరు గ్రామానికి చెందిన మాజీ డీలర్ వెన్నపూస ఓబుల్ రెడ్డి, వెన్నపూస వెంకటరమణారెడ్డి, వీరారెడ్డి, ఓబుల్ రెడ్డి, నాగ సుబ్బారెడ్డి, రాజగోపాల్‌రెడ్డి సుమారు 40 కుటుంబాలు కడప పార్లమెంట్ తెదేపా అభ్యర్థి చదిపిరాల్ల భూపేష్ రెడ్డి, మైదుకూరు నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు.ఈ సందర్భంగా పుట్టా సుధాకర్ యాదవ్ నాపై నమ్మకంతో నేడు పార్టీలో చేరిన వారందరినీ ఎల్ల వేళలా గుర్తుంచుకుంటానని వారికి భవిష్యత్తులో సముచిత స్థానం కల్పిస్తానని హామీ ఇచ్చారు. మే 13న జరిగే ఎన్నికలలో అందరు నా కోసం కష్టపడి పని చేసి నన్ను ఎమ్మెల్యేగా గెలిపించే బాధ్యత మీరు తీసు కోవాలని కోరారు. కార్య క్రమంలో ఖాజీపేట మండల తెదేపా అధ్యక్షులు తిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డి, జనసేన ఇన్ ఛార్జ్ మల్సోత్రా సీనియర్ తెదేపా జనసేన, బిజెపి నేతలు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

## బీసీల అభివృద్ధి, సంక్షేమం టిడిపితోనే సాధ్యం



తంబళ్లపల్లె, మేజర్ న్యూస్, ఏప్రిల్ 15: తంబళ్లపల్లె మండలంలోని జుంజరపెంట గ్రామంలో సోమవారం జయహో బిసి డిక్లరేషన్ కార్యక్రమం తంబళ్లపల్లి నియో జకవర్గ జనసేన ఇన్చార్జి పోతుల సాయినాథ్, మండల కన్వీనర్ రెడ్డప్ప రెడ్డి, టిడిపి నాయకులు మంత్రి గిరిధర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి ఆవిర్భావం నుండి బీసీలు తెలుగు దేశం పార్టీకి వెన్నుముక లాంటి వారిని రాబోయే రోజుల్లో బీసీల అభివృద్ధి, సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందని ధీమా వ్యక్తం చేశారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు బీసీ డిక్లరేషన్ ప్రకటించి వారికి 50 ఏళ్లకే 4000 పెన్షన్, లచ్చన్నర కోట్లతో బీసీ సబ్ ప్లాన్ అమలు చేసి చరిత్రలో లేని అభివృద్ధి చేస్తామన్నారు. 10 లక్షల చందనన్న బీమా, 34శాతం రాజకీయ రిజర్వేషన్లు, పెండ్లికానుక లక్ష, శాశ్వత కులధ్రువీకరణ పత్రాలు, బీసీ కమ్యూనిటీ హాల్, విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్య, విదేశీ విద్య ఇలా 30 పథకాలతో బీసీలను ఆదుకుం టా మని తెలిపారు. బీసీ కార్పొరేషన్, బాబు షూటింగ్ భవిష్యత్తు గ్యారెంటీ కరపత్రాలను పంపిణీ చేశారు. త్వరలో జరగబోయే ఎన్నికలలో ఉమ్మడి అభ్యర్థి దాసరిపల్లి జయచంద్ర రెడ్డికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి, ఎంపీ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డి కమలం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ భేరి శ్రీనివాసులు, మాజీ జెడ్పిటిసి రామచంద్ర, వైజి రమణ, మాజీ ఎంపిటిసి చలపతి నాయుడు, తులసీదర్ నాయుడు, శశిధర్ రెడ్డి, సోమశేఖర్, నరసింహులు, వెంకటరెడ్డి, సిద్దమ్మ మండలంలోని టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ప్రజల జీవితాల్లో వెలుగులు కొనసాగాలంటే మళ్లీ జగన్ రావాలి

### - జిల్లా వక్ఫ్ బోర్డు ఛైర్మన్ ఎస్.ఏ.కరీముల్లా వెల్లడి



మదనపల్లె,మేజర్ న్యూస్ : పేదల జీవితాల్లో వెలుగులు కొనసా గాలంటే మళ్లీ జగన్ ముఖ్య మంత్రి కావాలని జిల్లా వక్ఫ్ బోర్డు ఛైర్మన్ ఎస్.ఏ.కరీముల్లా పేర్కొన్నారు. సోమవారం రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి,మదనపల్లె నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా నిస్సార్ అహ్మద్ గెలుపు కోసం అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డు ఛైర్మన్ ఎస్.ఏ.కరీముల్లా, షేక్ షబానా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 14వ వార్డు పరిధిలోని వినా యక స్వామి ఆలయం నందు ముందుగా అభ్యర్థుల గెలుపు కోసం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవరత్నాలు సంక్షేమ పథకాలతో అన్ని వర్గాల వారికి లబ్ధి చేకూర్చారన్నారు. పారదర్శకంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాలం టే వైఎస్సార్సీపిని ఆదరించాలన్నారు. ఇంత పెద్ద మొత్తంలో ప్రజలకు సం క్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కు తుందని కొనియాడారు.అనంతరం ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంచుతూ వైసీపీకి ఓటు వేయాలంటూ ప్రజలను అభ్యర్థించారు. కార్యక్రమంలో రియాజ్, బాబా జాన్, నూర్ మొహిద్దిన్ ఖాన్, రఫీ, కమల్ ఖాన్, తాజ్‌బాషా, మారెన్న, రమాదేవి పాల్గొన్నారు.

## అగ్నిప్రమాదాలపై అవగాహన అవసరం

### అగ్నిమాపక కేంద్రం ఇంఛార్జి అధికారి టి.కృష్ణమూర్తి

వేంపల్లె మేజర్ న్యూస్: ప్రజలు అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కలిగి ఉండాలని వేంపల్లె అగ్నిమాపక కేంద్రం ఇంఛార్జి అధికారి టి.కృష్ణమూర్తి అన్నారు. సోమవారం స్థానిక వైఎస్ఆర్ సర్కిల్, బస్టాండు ప్రాంతాల్లో అగ్ని ప్రమాదాల నివారణపై కరపత్రాలు పంపిణీ చేశారు. అలాగే అగ్నిమాపక నీటి విన్యాసాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్ని ప్రమాదాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. చిన్నపాటి నిర్లక్ష్యం కారణంగా సంభవించే పెను ప్రమాదాలు నివారించడమే లక్ష్యంగా ప్రతి ఏటా అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు.



## వాలంటీర్లకు ఎన్నికల కమిషన్ అంటే భయం లేదా...?



ప్రొద్దుటూరు,మేజర్ న్యూస్: ఎన్నికల కమిషన్ ఎప్పుడైతే ఎన్నికల కోడ్ విడుదల చేసిందో నాటి నుంచి ముఖ్యమంత్రి ఒక్కడు మాత్రమే ఆపధర్మ ముఖ్య మంత్రి ఆయనకు ఎటువంటి అధికారాలు ఉండవు. కేవలం ఉత్సవ విగ్రహ మాదిరి. మిగతా మంత్రులు శాసనసభ్యులు తమ స్థాయిని కోల్పోయి నట్లే. కానీ వాలంటీర్లు మాత్రం తామేదో ఎన్నికల కమిషన్ కు అతీతం అయినట్లు ప్రవర్తిస్తున్నారు. తాజాగా ప్రొద్దుటూరు నియోజకవర్గం తాళ్లమా పురం గ్రామపంచాయతీ పరిధిలోని మూలవారిపల్లె గ్రామంలో ప్రొద్దుటూరు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి తన ప్రచారాన్ని కొనసాగిస్తున్నప్పుడు అక్కడి వాలంటీర్ మార్క్ అనే వ్యక్తి జై జగన్,జై వైఎస్ఆర్ సిపి అంటూ ఆయన పక్కనుండి నినాదాలు చేశారు. ఇది నూటికి నూరు పాళ్ళు ఎన్నికల కోడ్ నియమాల్ని వ్యతిరేకించి నట్లే. ఎన్నికల నియమావలిని అనుసరించాల్సిన అధికారులు ఏమయ్యారు... ఎక్కడున్నారో తెలియని పరిస్థితి. అధికారులు ఏం చేస్తున్నారో అర్థం కాని పరిస్థితి. ఒకవైపు తెలుగు దేశం పార్టీ నాయకులు చేస్తున్న ప్రచారంలో ఈ వాలంటీర్ ఎవరు.. అతనికి అంత మేరకు అధికారుల సపోర్టు లేకపోతే అంత బహిరంగంగా ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన నంద్యాల వరద రాజుల రెడ్డి ఉండగానే అటు వంటి కూతలు కూసే అధికారం ఎవరు ఇచ్చారు. అందుకు పోలీసులు ఏం చేస్తు న్నారు. అతనిపై పోలీసులు ఎటువంటి చర్యలు చేపట్టారు అనేది ఇంత వరకు సమాచారం లేదు. ఎన్నికల నియమావళి అనుసరించాల్సిన బాధ్యత పోలీసు అధికారులకు లేదా అని వైఎస్ఆర్సిపి వర్గాలు తీవ్రంగా మండిపడు తున్నాయి. మార్క్ అనే వాలంటీర్‌పై ఎన్నికల కమిషన్‌కు తెలుగు దేశం పార్టీ వర్గాలు నివేదికలు పంపాయి. దానికి తోడు మార్కుకు అటువంటి సౌకర్యం కల్పించిన ప్రతి ఉద్యోగిపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదులు వెళ్లాయి. ఎన్నికల నిబం ధనలు పాటించాల్సిన ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు ఎందుకు చర్యలు తీసుకోలేదు రేపటి లోపు సమాధానం చెప్పాల్సి ఉంది.

## రాష్ట్రాభివృద్ధే కూటమి లక్ష్యం



బి.కోడూరు మేజర్ న్యూస్: బి.కోడూరు మండలంలోని తంగేడు పల్లె గ్రామంలో మాజీ ఎమ్మెల్యే విజయమ్మ యువ నాయకుడు ఆదేశాల మేరకు కూటమి అభ్యర్థి బొజ్జ రోశన్న, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు రామచంద్రా౽ెడ్డి ఆధ్వర్యంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటికి తిరిగి కూటమి ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను ప్రజలకు వివరిం చారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజల్లో మార్పు మొదలైందని వైసీపీ ప్రభుత్వంలో ప్రజలు విసిగిపోయారన్నారు. పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు అభివృద్ధి చెందాలంటే కూటమి అధికారంలోకి రావాలన్నారు. బి.కోడూరు మండలంలో ప్రజా స్పందన చాలాబాగుందన్నారు. జరగబోవు సార్వత్రిక ఎన్నికల్లో బొజ్జ రోషన్నాను గెలిపిస్తే నియోజవర్గం అభివృద్ధి చెందుతుందని దీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు గోడి భాస్కర్ రెడ్డి, గోడి రమణారెడ్డి, రమణ రెడ్డి రామసుబ్బారెడ్డి, చిన్న కృష్ణ రెడ్డి,సతీష్ రెడ్డి,శివ రామి రెడ్డి,అమర్ నాథ్ రెడ్డి,శంకర్ రెడ్డి,రామ మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీతారామయ్య విగ్రహ ప్రతిష్ట



పెనగలూరు, మేజర్ న్యూస్ : పెనగలూరు మండలంలోని సింగా రెడ్డి పల్లె గ్రామపంచాయతీలో కంబాలకుంట బీసీ కాలనీ నందు శ్రీ సీతారామ లక్ష్మణ స్వామి వారి విగ్రహ ప్రతిష్ట అంగరంగ వైభోగంగా నిర్వహించారు. అనంతరం స్వామి వారి కళ్యాణ మహోత్సవం వేద పండితులు మంగళ వాయిద్యాల మధ్య నిర్వహించారు. ఆలయ ధర్మకర్త నల్లిపోయిన వెంకటసుబ్బయ్య,ఆయన సతీమణి వరలక్ష్మి మరియు శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి విగ్రహ దాత సింగారెడ్డి పల్లి మాజీ సర్పంచ్ మారం రెడ్డి ఈశ్వరమ్మ భర్త మారం రెడ్డి లక్ష్మీనరసయ్య వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిపించినట్లు గ్రామస్తులు తెలిపారు. అనంతరం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తరలి రావడం జరిగినది అనంతరం రాత్రి 10 గంటలకు బీసీ కాలనీ వీధులలో స్వామివారు ఊరేగింపు నిర్వహించబడనని గ్రామస్తులు తెలిపారు .ఉత్సవ విగ్రహాలను చింతకాయ పల్లి గ్రామానికి చెందిన తిక్క జయరాం, వెంకట లక్ష్మమ్మ, తిక్క మల్లికార్జున, లక్ష్మీదేవి దేవాలయానికి అందజేసినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమానికి గ్రామంలోని పెద్దలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగినది.

## ఈ నెల 18న పీలేరులో నామినేషన్ దాఖాలు చేయనున్న కిషోర్ కుమార్ రెడ్డి



పీలేరు మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లాపీలేరు ఈ నెల18వ తేదీన 4:గంటలకు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ కూటమి పార్టీల ఎమ్మెల్లే అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి నామినేషన్ దాఖలు చేయనున్నట్లు తెలిపారు. ఆయన సోమవారం గుఱ్ఱం కొండ మండలంలో బాబు షూరిటీ-భవిషత్తు గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన విలేఖర్లతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీలేరు పట్టణంలోని తిరుపతి రోడ్డు కోటపల్లె క్రాస్ వివేకానంద సర్కిల్ నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు భారీగా ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. ర్యాలీగావెళ్లి అనంతరం ఎమ్మెల్లే అభ్యర్థిగా నామినేషన్ దాఖాలు చేయనున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని కలకడ, కలికిరి, వాల్మీకి పురం, పీలేరు, గుఱ్ఱం కొండ, కె.వి పల్లి మండలాల నుండి నియోజకవర్గ పరిధిలో గ్రామగ్రామాన క్షేత్ర స్థాయిలో టీడీపీ, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాలు నల్లారి అభిమానులు పెద్దఎత్తున చేరుకొనిఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## జోరుగా టీడీపి ఎన్నికల ప్రచారం



సింహాద్రిపురం, మేజర్న్యూస్: సింహాద్రిపురం మండలంలోని రావుల కొలను, సుంకేసుల గ్రామాలలో సోమవారం ఉదయం తెలుగుదేశం పార్టీ సింహాద్రిపురం మండల కన్వీనర్ మారెడ్డి జోగి రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ గ్రామాలలో ఇంటింటికి తిరుగుతూ టీడీపి మేనిఫెస్టో ప్రచురించిన కరపత్రాలను ఓటర్లకు పంపిణీ చేశారు. మేనిఫెస్టోలోని టీడీపి పథకాలను ఓటర్లకు వివరించారు. వచ్చే సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అయిన మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డికి ఒక ఓటు ఎంపీ అభ్యర్థి అయిన భూపేష్ రెడ్డికి మరో ఓటు వేసి ఇరువురిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. టీడీపి అధికారంలోకి వస్తే రాష్ట్ర అభివృద్ధితో పాటు సింహాద్రిపురం మండల అభివృద్ధిని కూడా చేస్తారని పేర్కొన్నారు. ముఖ్యంగా టీడీపి ఎన్నికల మేనిఫెస్టోలో మహిళల కోసం ఏర్పాటు చేసిన పథకాలను గురించి మహిళలకు వివరించారు. ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, అలాగే చదువుకునేందుకు పిల్లలకు అందించే ప్రోత్సాహకాలు తదితర వాటి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు టీడీపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## వైఎస్అర్ సీపీ కార్యాలయం ప్రారంభం



చెన్నూరు, మేజర్న్యూస్: మండలంలోని చెన్నూరు గ్రామ పంచాయతీలో నూతనంగా ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని కమలాపురం శాసనసభ అభ్యర్థి పి.రవీంద్రనాథ్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. అనంతరం పార్టీ నాయకులతో కలిసి కార్యాలయం లో ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి గుమ్మా రాజేంద్రప్రసాద్ రెడ్డి, రాష్ట్ర నాయకులు ఆర్విఎస్ఆర్, సీనియర్ నాయకులు గణేష్ రెడ్డి, ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్, మండల కన్వీనర్ జి.ఎన్ భాస్కర్ రెడ్డి, టౌన్ కన్వీనర్ ముదిరెడ్డి సుబ్బారెడ్డి, సొసైటీ అధ్యక్షులు అల్లీ శ్రీరాముర్తి, మైనార్టీ నాయకులు అన్వర్, అబ్దుల్ రబ్, జుమాన్, వారిష్, హస్రత్ చెన్నూరు సర్పంచ్ కళ్యాణ్, తుంగా చంద్రాయాదవ్, జేసీఎస్ కన్వీనర్ శ్రీనివాస రాజు, నిరంజన్ రెడ్డి, నిత్యపూజయ్య, మిట్ట మాధవ్ రెడ్డి, ఎస్.శ్రీనివాసులు, కృష్ణ, మహేశ్వర్ రెడ్డి, పండు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న వారిని గెలిపించండి



యర్రగుంట్ల మేజర్న్యూస్ : ఇచ్చిన మాటను కాకుండా ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న వైయస్ జగన్మోహన్ రెడ్డిని గెలిపించండి అంటూ సీనియర్ ఎమ్మార్పీఎస్ నాయకులు వైఎస్ఆర్సిపి నాయకులు కోళ్ల భాస్కర్ ఎస్సీ కాలనీలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సోమవారం పట్టణంలోని సుందరయ్య కాలనీ, ప్రకాష్ నగర్, చిన్నదండ్లూరు గ్రామాలలోని ఎస్సీ కాలనీలలో వారి సమస్యలు వింటూ అధికారులకు తెలియజేస్తూ సాగిన ప్రచారంలో, అక్క చెల్లెమ్మలతో ఆప్యాయంగా మాట్లాడుతూ, యోగ క్షేమాలు అడిగి తెలుసుకుంటూ సంక్షేమ పథకాలు అందరికీ చేరుతున్నాయా లేదా అని ఆరా తీశారు. ప్రచారంలో ఆయన మాట్లాడుతూ ఇచ్చిన మాట నిలబెట్టు కోవడమే కాకుండా ప్రజా సంక్షేమ పథకాలు ఇంటి వద్దకే చేరవేసిన సీఎం జగన్మోహన్ రెడ్డిని మళ్లీ సీఎం చేసుకోవాలంటే, ఎమ్మెల్యే అభ్యర్థి మూలే సుధీర్ రెడ్డిని ఎంపీ అభ్యర్థి వైయస్ అవినాష్ రెడ్డి లు వైస్సార్సీపీ అభ్యర్థుల ప్యాను గుర్తుకు అత్యధిక ఓట్లతో గెలిపించి, వైయస్ జగన్ మరల సీఎం చేసుకుంటే రాష్ట్రం అభివృద్ధి చెందడమే కాకుండా సంక్షేమ పథకాలు సంపూర్తిగా అందుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో కగేశ్వరరావు, హరికుమార్,ప్రసాద్, శ్రీను, రమణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాంత్ రెడ్డి మరోసారి గెలిపించండి

### మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి



రామాపురం, మేజర్ న్యూస్: రాయచోటి నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్న తన కుమారుడు శ్రీకాంత్ రెడ్డిని మరోసారి గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే గడ్డికోట మోహన్రెడ్డి ప్రజలను అభ్యర్థిస్తూ ప్రచారం నిర్వహించారు. మండలంలోని గోపగుడిపల్లి పంచాయతీలో సోమవారం శివాలయంలో పూజలు నిర్వహించి గోపగుడిపల్లి కస్పా గొల్లపల్లి, అడపల మాలపల్లి, కాంపల్లి, కాంపల్లి దళితవాడ గ్రామాలలో ప్రచారం నిర్వహించారు రాయచోటి నియోజకవర్గం అభివృద్ధి కోసం తన కుమారుడు శ్రీకాంత్ రెడ్డిని మరోసారి గెలిపించాలని అలాగే ఎంపీగాపెద్దిరెడ్డి మిథున్రెడ్డిని గెలిపించాలని ఓటర్లకు ఆయనవిజ్ఞప్తి చేశారు. పేద ప్రజల అభివృద్ధి కోసం రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డిని అత్యధిక స్థానాలతో గెలిపించాలని కోరారు. ఆయన వెంట మండల వైసీపీ కన్వీనర్ జనార్దన్ రెడ్డి, జడ్పీటిసి మాసన వెంకటరమణ, మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథ్ రెడ్డి, ఎంపీటీసీలు సర్పంచులు కన్వీనర్లు గృహ సారధులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## వైకాపా ప్రభుత్వంలో ప్రజల వద్దకే పాలన

### మున్సిపల్ ఇన్చార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి



పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజల ఇంటి ముంగిటికే సంక్షేమ పథకాలను చేరవేస్తూ జనరంజక పాలనను అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి మన వైయస్ జగన్మోహన్ రెడ్డి అని మున్సిపల్ ఇన్చార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పులివెందుల పట్టణంలోని నారాయణ కాలేజీ వద్ద నుండి సోమవారం మున్సిపల్ ఇన్చార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ ప్రజలకు పలు సంక్షేమ పథకాలు రైతుభరోసా, ఫీజు రీయింబర్స్మెంట్, ఆరోగ్యశ్రీ, అమ్మ ఒడి, వైయస్సార్ ఆసరా ఇలా అనేక రకాల పథకాలను అందిస్తూ ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని చాటి చెప్పారని అన్నారు. నిరంతరం ఈ సంక్షేమ పథకాలు ఇలాగే కొనసాగాలంటే రానున్న ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై ఓటు వేసి వైయస్ జగన్మోహన్ రెడ్డిని, వైయస్ అవినాష్ రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైస్ చైర్మన్ హాఫీజ్, సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, కో ఆప్షన్ మెంబర్ చంద్రమౌళి, జేసిఎస్ కన్వీనర్లు పార్నపల్లి కిషోర్, చంద్రమౌళి, కౌన్సిలర్లు కోడి రమణ, మురళీ, లక్ష్మీ భార్గవి, ఖాదర్ బాషా, అంకాలమ్మ దేవస్థానం చైర్మన్ బ్యాటరీల ప్రసాద్, డేనియల్ బాబు, పద్మనాభ రెడ్డి, హరి, తదితర వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించండి



ప్రొద్దుటూరు, మేజర్న్యూస్: స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని 2 వార్డ్ నందు ఇటింటికి తిరుగుతూ తెలుగుదేశం పార్టీ ప్రవేశ పెట్టిన మ్యానిఫెస్టోలోని పథకాలను వివరిస్తూ తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓట్లు వేసి వేయించి ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డిని, ఎంపీ అభ్యర్థి చదిపిరాళ్ళ భూపేశ్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి కుటుంబ సభ్యులు,ఎంపీ అభ్యర్థి చదిపిరాళ్ళ భూపేష్ సుబ్బరామిరెడ్డి సతీమణి జ్యోతి ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగా శివ కల్యాణి ,బీజేపీ పట్టణ అధ్యక్షురాలు కుమారి,తెదేపా పట్టణ అధ్యక్షురాలు బోగాల లక్ష్మినారాయణమ్మ, లక్ష్మి, అలవేలు, శైలజ, అంజనమ్మ, భానుమతి, భారతి, వెంకట సుబ్బమ్మ, సుశీల, సుహాసిని, హసీనా, స్థానిక నాయకులు ధనియాల రాఘవ రెడ్డి, పోలుక భాస్కర్ రెడ్డి, పోలుక శేఖర్ రెడ్డి, మండాది మునిరెడ్డి, మండాది మునిశేఖర్ రెడ్డి, ధనిరెడ్డి శ్రీధర్ రెడ్డి, పాణ్యం నాగముని రెడ్డి, ధనిరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, గంగుల రాజేశ్వర్ రెడ్డి, బయపు రెడ్డి సూర్య నరసింహ రెడ్డి,గురు భాస్కర్ రెడ్డి, బయపురెడ్డి సునీల్ కుమార్ రెడ్డి, గంగుల పృథ్వి రెడ్డి, బయపు రెడ్డి కార్తీక, తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న చేసిన అభివృద్ధి చేసి ఓటు వేయండి

### రెండోసారి ఎమ్మెల్యేగా నన్ను ఆశీర్వదించండి : వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సుధీర్ రెడ్డి



జమ్మలమడుగు, మేజర్న్యూస్ : జగనన్న చేసిన అభివృద్ధిని చూసి ముఖ్యమంత్రిగా రెండోసారి గెలిపించాలని ప్రజలను కోరారు సోమవారం ఉదయం నియోజవర్గ పరిధిలోని మైలవరం మండలం వేపరాల గ్రామంలో ఎన్నికల ప్రచారంలో తిరుగుతూ నిర్వహించారు ప్రతి ఒక్కరిని ఆత్మీయంగా పలకరిస్తూ జనంతో మమేకమైన ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మూలె సుధీర్ రెడ్డి ఈ సందర్భంగా జగనన్న ప్రభుత్వం చేసిన అభివృద్ధిని తెలియచేస్తూ ఎమ్మెల్యే అభ్యర్థిగా రెండవసారి జగనన్న అవకాశం కల్పించారని మీకు మరింత సేవ చేయడానికి ముందుకు వచ్చానని ప్రతి ఒక్కరు నాకు మరియు ఎంపీ అభ్యర్థి అయిన అవినాష్ రెడ్డి అన్నకు ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి మరొకసారి జగనన్నను ముఖ్యమంత్రి గెలిపించుకోవలసిన భాద్యత మన అందరిదీ అని తెలియచేశారు. జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే ఆయనకు శ్రీరామరక్ష అని అన్నారు ప్రజల కొరకు ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకం ప్రజలకు అందించడం జరిగిందని ప్రజలందరూ సద్వినియోగం చేసుకున్నారని పేద బడుగు బలహీన వర్గాల కొరకు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన జగనన్నను ముఖ్యమంత్రిగా మరోసారి గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో బిడి గింజల చంద్రమౌళి వైసిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రానికి నెంబర్ వన్ ద్రోహి బిజెపి

## డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



వేంపల్లె మేజర్ న్యూస్: రాష్ట్రానికి బిజెపి తీరని అన్యాయం చేసిందని, నెంబర్ వన్ ద్రోహి అని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి ధ్వజమెత్తారు. సోమవారం ఆయన వేంపల్లె విలేకరులతో మాట్లాడుతూ ప్రాంతీయ పార్టీలైన వైకాపా, టీడీపీ, జనసేనలు బిజెపికి కట్టుబానిసలని, కీలు బొమ్మలని వెల్లడించారు. రాష్ట్రానికి సంజీవిని లాంటి ప్రత్యేకహోదా, బుందేల్ ఖండ్ తరహా ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీకి తిలోదకాలిచ్చిందన్నారు. కడపజిల్లాలో స్టీల్ ప్లాంట్, దుగ్గరాజపట్నం ఓడరేవు, పోలవరం ప్రాజెక్టు, విజయ వాడ, విశాఖమెట్రోలు, రైల్వేజోన్, పారిశ్రామిక కారిడర్, కాకినాడ పెట్రో కెమికల్ కాంప్లెక్స్ తదితర విభజన హామీలు అమలు చేయలేదని బిజెపి ప్రభుత్వంపై తులసిరెడ్డి మండిపడ్డారు. ఆంధ్రుల ఆత్మ గౌరవానికి ప్రతీకైనా విశాఖ ఉక్కు కర్మాగారాన్ని అమ్మాలని చూస్తోందన్నారు. పౌరసత్వ సవరణ బిల్లు, రైతు వ్యతిరేక వ్యవసాయ బిల్లులతో సహా బిజెపి ప్రవేశపెట్టిన బిల్లుకు వైకాపా, టీడీపీలు మద్దతు ఇచ్చాయన్నారు. రాష్ట్రంలోని ఏ ప్రాంతీయ పార్టీకి ఓటు వేసిన బిజెపికి వేసినట్లేనని తులసిరెడ్డి వ్యాఖ్యానించారు. వచ్చే ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని తులసిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

# అభివృద్ధిని చూసి ఓటు వేయండి

## ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ పోరుమామిళ్ల మండలం మార్కాపురం గ్రామంలో సోమవారం ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి, పంచాయతీ రాజ్ ప్రభుత్వ సలహాదారులు నాగార్జున రెడ్డి, ఆప్కాస్ స్టేట్ బోర్డ్ డైరెక్టర్ కళ్యాణ్ చక్రవర్తి ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఒక్కరూ ఫ్యాను గుర్తుపై ఓట్లు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి సుధ, ఎంపీ అభ్యర్థి వైయస్ అవినాష్ రెడ్డి లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ప్రజాసంకల్ప పాలనను 2019 నుండి 2024 మధ్యకాలంలో మన బద్వేల్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి సంక్షేమం మన నియోజకవర్గ ప్రజలకు స్వర్ణయుగం లాంటిది. నేడు మన బద్వేల్ నియోజకవర్గంలో గడిచిన ఐదు సంవత్సరముల కాలంలో ఎన్నడూ లేని విధంగా నియోజకవర్గంలో 1422 కోట్లతో అభివృద్ధి పనులు జరగడం గొప్ప విశేషమని,కలలో కూడా ఎవరు ఊహించలేదని ఆయన తెలిపారు. కార్యక్రమంలో, జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, వైస్ ఎంపీపీలు రాజశేఖర్, ఎంపీటీసీ వెంకటేశ్వర్లు, రాళ్లపల్లి నరసింహులు, సర్పంచ్ జనార్దన్ రెడ్డి, రవిచంద్ర రెడ్డి, పుల్లారెడ్డి, నారాయణ రెడ్డి, జెకె, సచివాలయం కన్వీనర్ చిన్న గురప్ప, మాబు, కృష్ణారెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాబు, ముత్యాల ప్రసాద్ రావు, పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# వరద ప్రచారానికి ప్రజల నీరాజనం



రాజుపాలెం, మేజర్ న్యూస్: ప్రొద్దుటూరు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డికి సోమవారం సాయంత్రం పర్లపాడు గ్రామంలో ప్రజలు బ్రహ్మ రథం పట్టారు. ఆ గ్రామానికి చెందిన మాజీ జెడ్పిటిసి సభ్యుడు మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో అడుగడుగునా వరదరాజుల రెడ్డికి ఆయా కాలనీ ప్రజలు ఘన స్వాగతం పలికారు. టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి వరదరాజుల రెడ్డి ఆయన తనయుడు నంద్యాల కొండారెడ్డి పై పూల వర్షం కురిపించారు. గ్రామదేవత అంకాలమ్మకు ప్రత్యేక పూజలు అనంతరం ప్రచారం ప్రారంభమైంది. సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి వరద రాజుల రెడ్డి ఎంపీ అభ్యర్థి భూపేష్ రెడ్డిను భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారంలో ఓటర్లను కోరారు. పేద బడుగు బలహీన వర్గాలకు మేలు జరగా లంటే చంద్రబాబునాయుడుతోనే సాధ్యపడుతుందన్నారు. ప్రచార కార్యక్రమంలో ప్రొద్దుటూరు బీసీ నేత చల్ల రాజగోపాల్ యాదవ్, ఈవి సుధాకర్ రెడ్డి, ముక్తియార్,,టిడిపి నేతలు పురుషోత్తం రెడ్డి, కొర్రపాడు రామచంద్ర రెడ్డి రామ మోహన్ రెడ్డి, కొట్టల జగన్ మోహన్ రెడ్డి వెంకటేశ్వర రెడ్డి ప్రతాపరెడ్డి, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# టీడీపీ నేతల మాటలు నమ్మి మోసపోవద్దు

## ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి



గాలివీడు, మేజర్ న్యూస్ అధికారం దక్కించుకోవడానికి ప్రజలను మోసం చేస్తూ మాయమాటలు చెప్పే తెలుగుదేశం పార్టీని నమ్మి మోస పోవద్దని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి ప్రజలను కోరారు. గాలివీడు గోరాన్ చెరువు, ఎగువగొట్టివీడు గ్రామాలలో గడప గడపకు వైయస్సార్సీపీ ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ప్రజల నుంచి వారికి అడుగడుగునా ఘన స్వాగతం లభించింది. మహిళలు హారతులు పట్టారు. అభిమానులు పూల వర్షం కురిపించారు. అనంతరం వారు ఇంటింటికి వెళ్లి ఓటును అభ్యర్థించారు. మే 13 న జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో రాజంపేట పార్లమెంట్ వైసిపి అభ్యర్థి మిథున్ రెడ్డిని, రాయచోటి నియోజకవర్గ అభ్యర్థులైన తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి ప్రజలను కోరారు. ఆనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గడిచిన ఐదేళ్లలో దేశంలో ఈ రాష్ట్రంలో లేని విదంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంక్షేమ విప్లవం నడిచిందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేపట్టిన కార్యక్రమాల వల్ల ప్రజల జీవన ప్రమాణాలు పెరిగాయని చెప్పారు. స్కూలుకు వెళ్లే చిన్న పిల్లల నుంచి పండు ముసలి వాళ్ళ వరకు లబ్ధిని చేకూర్చారని వెల్లడించారు. ఇటువంటి సంక్షేమ పాలన ఇలాగే కొనసాగాలంటే మరోసారి జగన్మోహన్ రెడ్డి ముఖ్య మంత్రి కావాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలు కూడా విజ్ఞతతో ఆలోచించి సీఎం జగన్ సంక్షేమ పాలనకు అండగా నిలవాలని, వచ్చే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకే మీ అమూల్యమైన ఓటు ఫ్యాన్ గుర్తుకు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల వైకాపా కన్వీనర్ మిట్టపల్లి యదుభూషణ్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆవుల నాగభూషణ్ రెడ్డి,మండల వైకాపా మైనార్టీ నాయకులు ఖాదర్ మొహిద్దీన్ (ఎస్. కె),వైసిపి మండల ఎన్నికల ఇంఛార్జి గడికోట సుదీప్ రెడ్డి, గోరాన్ చెరువు సర్పంచ్ దీప్తి, వైస్ ఎంపిపి2 శ్రీనివాసులు, మాజీ ఎంపిటిసి చిన్నరెడ్డి,వైసిపి నాయకులు మధు సూదన్ రెడ్డి, వేంక టాద్రి, బ్రహ్మానంద రెడ్డి,శ్రీనివాసులు రెడ్డి, పలు గ్రామాల సర్పంచులు, ఎంపిటిసి లు,పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఒక్క అవకాశం ఇవ్వండి ... అండగా ఉంటూ అభివృద్ధి చేస్తా

## పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి



మేజర్ న్యూస్ చెన్నూరు: టీడీపీ ఎమ్మెల్యేగా ఒక్కసారి అవకాశం ఇవ్వాలని మీ కష్టల్లో అండగా ఉంటూ గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని కమలాపురం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి శివాలపల్లి గ్రామ ప్రజలను కోరారు.సోమవారం మండలంలోని శివాలపల్లి గ్రామ పంచాయతీలో సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ప్రచారానికి విచ్చేసిన చైతన్య రెడ్డికి స్థానిక నాయకులు ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం ప్రతి ఇంటింటికీ తిరిగి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోపై ఎన్నికల ప్రచారం చేశారు. చంద్రబాబు నాయుడు సీఎం అయ్యాక టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత ఆరు పథకాల అమలు ద్వారా ఒక్కో కుటుంబానికి ఎంతెంత లబ్ది చెందుతుందో వివరించారు.ప్రతి నివాసానికి వెళ్లి ప్రజలతో ఆప్యాయంగా మాట్లాడి టీడీపీ ప్రభుత్వం వస్తేనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యం అవుతుందని తెలియజేస్తూ రాబోయే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి సాగనంపాలని టీడీపీ సైకిల్ గుర్తుకు ఓటువేసి కమలాపురం నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఒక్కసారి ఆశీర్వదించి ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించాలని ప్రజలను అభ్యర్థించారు. వైసీపీ పాలనలో ఇక్కడి ఎమ్మెల్యే అభివృద్ధి చేసిందేమీ లేదని వివరించారు. తనకు సూటిగా మాట్లాడడం ఒకటే వస్తుందని మాట చెప్తే కచ్చితంగా నెరవేరుస్తానని స్పష్టం చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు విజయ భాస్కర్ రెడ్డి, ఇందిరెడ్డి శివారెడ్డి, ముమ్మడి లక్ష్మీకర్ రెడ్డి, పర్వత రెడ్డి, ఆవుల పవన్‌కుమార్‌రెడ్డి, గుమ్మల మల్లికార్జున రెడ్డి, మన్నూరు అక్బర్, రాంప్రసాద్, శివ, జయరాజు,అన్ని గ్రామాల టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫారెస్ట్ రేంజ్ అధికారిగా రఘునాథరెడ్డి



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ : పోరుమామిళ్ల నూతన ఫారెస్ట్ రేంజ్ అధికారిగా ఎర్రగుడి రఘునాథ్ రెడ్డి సోమవారం బాధ్యతలు చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఎర్రచందనం అక్రమ రవాణా పై గట్టి నిఘా పెట్టి అరికడతామన్నారు. ఏదైనా సమాచారం ఉంటే 8309924821 నెంబర్‌కి ఫోన్ చేసి చెప్పవలసి నదిగా తెలిపారు.

# గ్రామ సచివాలయాలతో ప్రజల వద్దకు పాలన : డాక్టర్ సుధ



బద్వేలు అర్బన్ మేజర్ న్యూస్: సచివాలయ వ్యవస్థను క్షేత్ర స్థాయిలో ఏర్పాటు చేయడం ద్వారా పరిపాలన వికేంద్రీకరణను సరళతరంచేసిన ఘనత వైసిపి పార్టీకి దక్కుతుంది అని ఎమ్మెల్యే డాక్టర్ సుధా అన్నారు. సోమవారం వల్లేరవారి పల్లె దళితవాడలలో ఆమె ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు దివంగత మాజీ ఎమ్మెల్యే వెంకట సుబ్బయ్య స్వగ్రామం కావడం వైసిపి నాయకులు కార్యకర్తలు అధికంగా ఉండడంతో ఈ ప్రచారం ముమ్మురంగా సాగింది. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతు గ్రామీణ ప్రజలు కాళ్ళు అరిగేలా మండల కేంద్రాలకు తిరగకుండా సచివాలయ వ్యవస్థను రూపుదిద్ది స్థానికం గానే ప్రభుత్వ సేవలు అందుబాటులోకి వచ్చే విధంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాటుపడ్డాడన్నారు రైతు భరోసా కేంద్రాలను స్థానికంగా ఏర్పాటు చేసి రైతులకు అవసరమైన సహా యాన్ని క్షేత్రస్థాయిలో అందించే విధంగా చర్యలు తీసుకునే ఘనత వైయస్సార్సీపిదే అన్నారు సంక్షేమమే లక్ష్యంగా సాగిన వైఎస్ఆర్సిపి పాలన రానున్న ఎన్నికలలో గెలుపు అనంతరం అభివృద్ధి దిశగా కూడా దూసుకుపోతుందని ఆమె హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పట్టణ వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు గుర్రంపాటి సుందర్ రామిరెడ్డి వైఎస్ఆర్సిపి అధికార ప్రతినిధి సింగనమల్ల వెంకటే శ్వర్లు మున్సిపల్ కౌన్సిలర్ చెవుల వెంకటేశ్వర్లు కృష్ణారెడ్డి వైసీపీ నాయకుడు రమణారెడ్డి వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భావితరాల భవిష్యత్తు కోసం టిడిపిని గెలిపించండి



ఖాజీపేట మేజర్ న్యూస్: భావితరాల భవిష్యత్తు కోసం మైదుకూరు అభివృద్ధి కోసం వచ్చే ఎన్నికల్లో టిడిపికి ఓటు వేసి నన్ను ఎమ్మెల్యేగా గెలిపించాలని మైదుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ ప్రజలను కోరారు. మిడుతూరు గ్రామంలో ఎన్నికల ప్రచారంలో ఇంటి ఇంటికి తిరుగుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన మినీ మేనిఫెస్టోలో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో తమ అమూల్యమైన ఓటు టిడిపి సైకిల్ గుర్తుపై వేయవలసిందిగా ప్రజలను కోరారు. కార్యక్రమంలో మైదుకూరు జనసేన ఇంచార్జ్ పందింటి మల్హోత్రా, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు తిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డి, ఎంపిటిసి భాస్కర్‌రెడ్డి, మాజీ జెడ్పిటిసి గోవింద్ రెడ్డి, తెరసాని సుబ్బరాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ సుబ్బయ్య, వీరయ్య, పుల్లయ్య నాయుడు, దాసరి శ్రీనివాసులు, రామసుబ్బయ్య, గోవిందు సుబ్బయ్య, బండి వెంకటేష్,అచ్చుకట్ల జిలాన్, జండాల మహబూబ్ భాష, జానకిరామ్, టి రమేష్ నాయుడు, పిచ్చినాయుడు, దస్తగిరి బాబు, పల్లె గంగాధర్, కిషోర్ రెడ్డి, గంగిరెడ్డి రాజేష్‌కుమార్ రెడ్డి (చిన్నా), పాల్గొన్నారు.

# జగన్‌ని ఆశీర్వదించండి

## ఎన్నికల ప్రచారంలో డాక్టర్ దినేష్ రెడ్డి



వేముల. మేజర్ న్యూస్: అర్హతే ప్రామాణికంగా తీసుకుని, కులమతాలకు, వర్గాలకు, ప్రాంతా లకు పార్టీ అతీతంగా అభివృద్ధి సంక్షేమాన్ని అందించిన సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డిని మరొకసారి ఆశీర్వదించి పులివెందుల నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థిగా జగన్ మోహన్ రెడ్డిని, కడప పార్లమెం ట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వైయస్ అవినాష్ రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించాలని ముఖ్యమంత్రి బామరిది డాక్టర్ ఈ.సి దినేష్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం వేముల మండల పరిధిలోని చాగలేరు, గుండ్లపల్లి గ్రామలలో ఆయన ఎన్నికల ప్రచారాన్ని వేముల మండల కన్వీనర్ నాగెళ్ల సాంబశివారెడ్డి, వేముల మండల పరిశీలకులు వేముల జెడ్పీటీసీ కొకటం వెంకట బయపు రెడ్డి,వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ, యువ నాయకులు నాగెళ్ల పవన్ విశ్వేశ్వర్ రెడ్డి,హర్ష వర్ధన్ రెడ్డి లతో కలిసి చేపట్టారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేసేటువంటి వ్యక్తి సీఎం జగన్ అని, ఎన్డీఏ కూటమిలాగా ఇచ్చిన హామీలను తుంగలో తొక్కే వ్యక్తిత్వం జగన్ది కాదని అన్నారు. కార్యక్రమంలో యువ నాయకులు నాగెళ్ళ మహేశ్వర్ రెడ్డి, ఇసి మహేశ్వర్ రెడ్డి, రామిరెడ్డి ప్రవీణ్ కుమార్ రెడ్డి, లాయర్ హరినాథ్ రెడ్డి,పత్రా సంఘం ఆర్గనైజేషన్ డైరెక్టర్ చల్లా సునీల్ కుమార్, వర్ర రవీంద్ర రెడ్డి, గండి మాజీ పాలకవర్గ సభ్యులు చెల్లుబోయిన రెడ్డెయ్య, మాజీ ఎంపీటీసీ మల్ రెడ్డి, చంద్ర శేకర్ రెడ్డి, సుబ్బారెడ్డి, ఎంపీటీసీ లక్ష్మీదేవి, సర్పంచులు చెన్నారెడ్డి, గంగరాజు, అర్జున, కె.వి రమణ, ఉత్తయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాల నివారణపై మాక్ డ్రిల్



పులివెందుల టౌన్, మేజర్‌న్యూస్: అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా రెండో రోజు సోమవారం పులివెందుల పట్టణంలోని స్థానిక వైయస్సార్ సర్కిల్ నందు లీడింగ్ ఫైర్‌మెన్ ఎల్. రామకృష్ణ ఆధ్వర్యంలో మాక్ డ్రిల్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అగ్ని ప్రమాదాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు వారు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నపిల్లలకు అగ్గిపెట్టెలు, లైటర్లు, టపాకాయలు, ఇతర ఎలక్ట్రికల్ సామాన్లు మండే స్వభావం ఉన్న పదార్థాలు దూరంగా ఉంచాలని తెలిపారు. పక్క మీద పడుకుని సిగరెట్లు తాగడం కాల్చిన సిగరెట్లు, బీడీలు, అగ్గిపుల్లలు ఆర్పకుండా అజాగ్రత్తగా పారవేయవద్దని అన్నారు. ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం జరిగితే ఆర్పడానికి ఎల్లవేళలా కొంత నీటిని ఇంటిలో నిల్వ చేసుకోవాలని తెలిపారు. అనంతరం వారు అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తూ ప్రజలకు కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్‌సి ఇన్‌చార్జ్ ఎల్.రామకృష్ణ ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు.

## బీరంలో ఆకట్టుకున్న ప్రపంచ కళా దినోత్సవ వేడుకలు



చెన్నూరు, మేజర్‌న్యూస్ : బీరం శ్రీధర్ రెడ్డి అంతర్జాతీయ పాఠశాలలో ప్రపంచ కళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆర్ట్ ఫెయిర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ సుబ్బారెడ్డి, చైర్‌పర్సన్ సరస్వతమ్మ, డైరెక్టర్ స్వాతి శ్రీకాంత్‌లు పాల్గొన్నారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యోగివేమన యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ హెడ్ ఆఫ్ ద డిపార్ట్మెంట్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ డాక్టర్ కె. మృత్యుంజయ రావు గ్రూప్-1 ఆఫీసర్ బీరం శ్రీకాంత్ రెడ్డిలు విచ్చేశారు.ముందుగా కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు సృజనాత్మకతతో కూడిన వివిధ రకాల కళాకృతులను,అందమైన చిత్రాలను,విభిన్న సంస్కృతులకు చెందిన అపురూప కళాఖండాలను ప్రదర్శించారు.ఈ సందర్భంగా కరెస్పాండంట్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ కళ కుంచెతో కన్నీటిని తెప్పించగలదని సమాజాన్ని మెప్పించగలదని సందేశాన్ని అందించగలదు హృదయాన్ని కదిలించగలదన్నారు.అటువంటి కళల యొక్క గొప్పతనాన్ని వివరిస్తూ ప్రతి సంవత్సరం సంవత్సరం 14న ప్రపంచ కళా దినోత్సవంగా జరుపుకుంటామని విద్యార్థులకు తెలియజేశారు. డైరెక్టర్ స్వాతి శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రపంచ కళ దినోత్సవం మన జీవితంలో కళ యొక్క ప్రాముఖ్యతను ప్రపంచవ్యాప్తంగా సృజనాత్మకత,సాంస్కృతిక అవగాహనను పెంపొందిస్తుందన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ కళా దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరిస్తూ సృజనాత్మకతపై ప్రపంచవ్యాప్తంగా అవగాహన కల్పించడం కోసం ప్రపంచ కళల అసోసియేషన్ ఈ దినోత్సవాన్ని నిర్ణయించి కళా రంగానికి, కళాకారులకు తోడ్పాటును అందిస్తుందని కళలు మానసిక ఆనందానికి, అభ్యున్నతికి, మనలో ఉన్న నైపుణ్యాలని మెరుగుపరుచుకోవడానికి ఉపయోగపడతాయని తెలియజేశారు.అలాగే డాక్టర్ కె.మృత్యుంజయ రావు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో పలు రకాల విద్యా కోర్సులకు లభిస్తునటువంటి ఆదరణ కళా రంగానికి దొరకడం లేదని కానీ కళా రంగంలో నైపుణ్యత కనపరిచి విద్యార్థులు తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవచ్చునని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రదర్శించినటువంటి కళా రీతులు అందరిని బాగా ఆకట్టుకున్నాయి. కొన్ని కళా రీతులు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణలుగా నిలిచాయి.ముఖ్య అతిథులు విద్యార్థులకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## 17 నుంచి రాజంపేటలో రామాయణ సప్తాహం కార్యక్రమాలు

రాజంపేట, మేజర్‌న్యూస్ : తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు అన్నమయ్య జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 17వ తేదీ బుధవారం నుంచి వారం రోజులపాటు రామాయణ సప్తాహం కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రోగ్రాం అసిస్టెంట్ గోపి బాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని మెయిన్ రోడ్డులో గల ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రతిరోజు సాయంత్రం 6:30 గంటల నుండి ఈ ధార్మిక ఉపన్యాస కార్యక్రమాలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు. ఇందులో భాగంగా 17న బుధవారం శ్రీరామనవమి - ప్రాధాన్యతను గురించి ధర్మాచార్యులు గంగనపల్లి వెంకటరమణ, 18న గురువారం శ్రీరాముడు - ధర్మ స్వరూపుడు అనే అంశంపై అరవ రమణయ్య, 19న శుక్రవారం రామాయణం–సీతా చరిత్ర గురించి విద్వాన్ కొత్త నరసింహులు, శనివారం రామాయణం–జాతికి సందేశం అనే అంశంపై విద్వాన్ పసుపులేటి శంకర్, 21న ఆదివారం రామాయణం–ఇంటింటి కథ అనే అంశంపై యు.పి.రాయుడు, 22న సోమవారం రామాయణం - రామరాజ్యం అనే అంశంపై విద్వాన్ కొత్త నరసిం హులు, 23న మంగళవారం చివరి రోజున రామాయణం–సేవాధర్మంపై ధర్మాచార్యులు గంగనపల్లి వెంకటరమణలు ధార్మికోపన్యాసాలు చేస్తారని రని గోపి బాబు తెలిపారు. కావున భక్తులు విరివిగా విచ్చేసి ఈ కార్యక్రమాలను జయప్రదం చేయాలని ఆయన కోరారు. సమూహ దేవాలయాల ఈవో జి. కొండారెడ్డి సహకారంతో ఈ కార్యక్రమాలు నిర్వహించనున్నామని ఆయన చెప్పారు.

## ఆదరించండి అభివృద్ధి చేస్తా

మొదటిపేజీ తరువాయి

జనసేన పార్టీ సీనియర్ నేత అతికారి వెంకటయ్య, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి, మాజీ మండల ప్రెసిడెంట్ నరసింహారెడ్డిరాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి శ్రీనివాసులు నాయుడు మాజీ జెడ్పీటీసీ సభ్యులు చలమయ్య యాదవ్, యువ నేత దారపునేని రాజా నాయుడు, మాజీ మార్కెట్ చైర్మన్ సంజీవరెడ్డి మండల క్లస్టర్ ఇంచార్జ్ దారపునేని దశరథ నాయుడు, రాజంపేట నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త దినేష్, పార్లమెంట్ కార్యదర్శి, నాగ ముని రెడ్డి, సింగల్ విండో మాజీ డైరెక్టర్ బాలిరెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత శంకర్ రెడ్డి మాజీ సర్పంచ్ సుబ్బారెడ్డి, తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ మామిడి సుబ్బారెడ్డి నిత్య పూజ స్వామి మాజీ చైర్మన్ రాజేంద్రప్రసాద్, బీసీ సెల్ అధికార ప్రతినిధి రాజశేఖర్ పెద్దపల్లి సర్పంచ్ ప్రతినిధి, తుర్ర ప్రతాప్ నాయుడు మాచుపల్లి సర్పంచ్ ప్రతినిధి విజయ భాస్కర్ రెడ్డి, సర్పంచ్ ప్రతినిధి సర్పంచ్ వెంకటేశ్వర్లు, రాష్ట్ర వాణిజ్య విభాగపు కార్యదర్శి రంజి సుబ్బరాయుడు సర్పంచ్ ప్రతినిధి బి ఓబులయ్య ముస్లిం మైనారిటీ అధ్యక్షులు డాక్టర్ వీరభద్రుడు, అయ్యప్ప నాయుడు, నాగభూషణం సర్పంచ్ ప్రతినిధి శ్రీనివాసులు ఎం నాగరాజు పోలిశెట్టి శ్రీనివాసులు మునిస్వామి తదితర మండల తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 'బొజ్జ' విస్తృత ప్రచారం

మొదటిపేజీ తరువాయి

రితేష్ రెడ్డిల సహకారం ఎంతైనా అవసరం అని భావించి వారి ద్వారా క్షేత్రస్థాయి టిడిపి నాయకులను తనవైపుకు తిప్పుకునేందుకు ముమ్మరంగా కృషి చేస్తున్నారు.వైసీపీ ఓటమి కోసం తెలుగుదేశం శ్రేణులంతా కలిసికట్టుగా బిజెపికి మద్దతు పలకాలని ఆయన పలువురి నేతలను కలసి పరిస్థితులను వివరించే ప్రయత్నం చేస్తున్నారు వైసీపీ ప్రభుత్వంలో మైనార్టీలకు బీసీలకు ఒరిగిందేమీ లేదని కేవలం అధికార పార్టీ దౌర్జన్యాలను ఎదుర్కొనేందుకు బిజెపి సహాయ సహకారం తీసుకోవడం పొత్తులో భాగంగా కమలం పార్టీ తరపున పోటీ చేయడం రాజకీయ ఎత్తుగడలో భాగమే అనే అంశాన్ని క్షేత్రస్థాయి నుండి వివరిస్తూ మైనార్టీలు తనకు మద్దతునివ్వాలని కోరుతూ ఉండడం గమనార్హం ఒక దశలో టిడిపి మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ఆమె తనయుడు రితేష్ రెడ్డి ఆధ్వర్యంలో బొజ్జ రోషన్న ముందస్తుగా ర్యాలీలు పాదయాత్ర చేసి ఉండడంవల్ల కమలం గుర్తుపై పోటీ చేస్తున్న రోషన్నను టిడిపి అభ్యర్థి గానే పరిగణిస్తుడడం రోషన్నకు లాబించే అంశం సామాజికంగా చూస్తే నెలవారి జీతాలు అందక ప్రభుత్వ ఉద్యోగులు వైసిపి నిరంకుశ చర్యలకు బలైన ఉపాధ్యాయులు అంగన్వాడీలు బహిరం గంగానే వైసిపి ఓటమి కోరుతు టిడిపికి ప్రత్యామ్నాయంగా బిజెపి తరఫున పోటీ చేస్తున్న బొజ్జ రోషన్నకు మద్దతునిస్తున్నారు. జగన్ తన చెల్లెలకు ద్రోహం చేసి, సొంత చిన్నాన్న హత్యకు బాధ్యుడైన అవినాష్‌రెడ్డికి ఎంపీ సీటు ఇచ్చి ప్రోత్సహిస్తునడంపై దివంగత నేత వివేకానంద రెడ్డి కూతురు సునీత జగన్ సోదరి షర్మిల వైసీపీకి ప్రత్యర్థులుగా మారి రోడ్డు షోలు నిర్వహిస్తూ చేస్తున్న ప్రచారం ప్రస్తుతం గ్రామస్థాయిలో సైతం చర్చ నియాంశంగా మారడం రోశన్న విజయానికి దోహ దపడే మరొక అంశం ఏది ఏమైనా ఎస్సీ బలిజ బీసీ మైనార్టీల ఓట్లను కూటమి పార్టీల నేతృత్వంతో ఆకట్టు కోవడంలో రోశన్న శక్తి వంచన లేకుండా పాటు పడుతున్నారు ఈ దిశలో ముందుకు సాగితే బిజెపి అభ్యర్థిగా బరిలో ఉన్న సైకిల్ గ్లాస్ మద్దతుతో కమలం వికసిస్తుందనే ఆశాభాన్ని పలువురు ఓటర్లు చెప్పుకుంటున్నారు.

## 20 మంది వాలంటీర్లు రాజీనామా



యర్రగుంట్ల, మేజర్‌న్యూస్ : పట్టణంలోని 1వ సచివాలయం నందు 10 మంది వాలంటీర్లు రాజీనామా పత్రాలను మున్సిపల్ కమిషనర్ కృష్ణయ్య చేతులకు అందజేశారు. మండలంలోని కలమల్ల గ్రామం సచివాలయం నుండి పదిమంది వాలంటీర్లు స్వచ్ఛందంగా రాజీనామాలను ఎంపీడీవో జాషువా, రహంతులయ్యకు అందజేశారు. వాలంటీర్లు ప్రచారంలో పాల్గొనవద్దు అన్న ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకుందామని రాజీనామా చేసిన వాలంటీర్లు తెలియజేశారు.

## విశ్వహిందూ పరిషత్ సమ్మేళనానికి పీఠాధిపతి లక్ష్మీపతి స్వామికి ఆహ్వానం



బి.కొత్తకోట, మేజర్‌న్యూస్ : కడపలో ఈనెల 20 వ తేదీన జరిగే విశ్వ హిందూ పరిషత్ సమ్మేళనానికి బి. కొత్తకోట మండలంలోని బండెన్న స్వామి ఆలయ ధర్మకర్త, పీఠాధిపతి, పగడాల లక్ష్మీపతి స్వామికి ఆహ్వానం అందింది. బి. కొత్తకోట మండలం బీరంగి పంచాయతీ సమీపంలోని గూగుటికోనలో వెలసిన వున్న బండెన్న స్వామి ఆలయంలో ఆలయ ధర్మకర్త, పీఠాధిపతి పగడాల లక్ష్మీపతి స్వామి ఆధ్వర్యంలో ఆలయ పరిసరాల్లో ఏర్పాటుచేసిన 51 అడుగులు ఎత్తైన శివుని విగ్రహం, స్ఫటిక శివలింగం తో పాటు 221 దేవతల విగ్రహాలను ఏర్పాటు చేసి, గో సంరక్షణ, సనాతన ధర్మ రక్షణకై పలు కార్యక్రమాలు నిర్వహిస్తూ, విస్తృతంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పగడాల లక్ష్మీపతి స్వామి మీడియాతో మాట్లాడుతూ హిందూ ధర్మ ప్రచార కార్యక్రమంలో విస్తృతంగా పాల్గొంటున్నామని తెలియజేశారు. విశ్వ హిందూ పరిషత్ ప్రతినిధుల ఆహ్వానం మేరకు కడపలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో లలిత అమ్మవారి దేవస్థానంలో జరిగే సమ్మేళన కార్యక్రమంలో పాల్గొంటున్నామని పేర్కొన్నారు. ఇటీవల అయోధ్యలో శ్రీ రామ మందిరాన్ని సందర్శించి, బాలరాముని దర్శించుకున్నామని తెలిపారు. విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో పాల్గొంటున్నానని చెప్పారు. ఆధ్యాత్మిక భావనలు పెంపొందించడమే ప్రచార ధ్యేయంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.

## బోయినపల్లి విద్యార్థుల ప్రతిభాపాటవాలు



రాజంపేట, మేజర్ న్యూస్ : రాజంపేట మండలం కొత్త బోయినపల్లి ఎస్ జె ఎస్ ఎమ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి విద్యార్థులు వ్యాసరచన చిత్రలేఖన పోటీలలో ప్రతిభాపాటవాలు చాటారు. ఇటీవల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని రాజంపేట బాలికల ఉన్నత పాఠశాలలో మండల స్థాయిలో పోటీలను నిర్వహించారు.ఇందులో బోయినపల్లి చెందిన విద్యార్థిని విద్యార్థులు వ్యాసరచన పోటీలలో ఎనిమిదో తరగతి విద్యార్థులు శ్రీలత, మల్లీశ్వరి,లక్ష్మి 9వ తరగతి విద్యార్థి సుచిత్ర, బహుమతులు సాధించారు. అదేవిధంగా చిత్రలేఖన పోటీలలో 8 వ తరగతి విద్యార్థులు లక్ష్మీకళ, రుబీనా,హరిణ బహుమతులు సాధించారు. ఈ మేరకు బాలికోన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో వారు బహుమతు లను అందుకున్నారు. విజేతలను ప్రధానోపాధ్యాయు రాలు భారతి సిబ్బంది టి.యం.డి. షఫీ, యస్. శారదా,డి. శ్రీలత,పి.శివయ్య, పి.జనార్దన్,దండు సుబ్బారెడ్డి, యస్.వి. రామరాజు,యన్. అమరా వతి,ఏ. శివ ప్రసాద్,యస్.ప్రభాకర్ రావు, పి.యల్. యన్.వి. ప్రసాద్ రావు,పి.డి.యం. ఈశ్వర్ నాయక్, పి.విజయ బాస్కర్, యం.రెడ్డి బాబు,బి. శేషగిరి, దార్ల శ్రీనివాసులు ఆచారిలు అభినందించారు.

# పోలింగ్ ప్రక్రియలో పిఓ, ఏపీఓలు, కీలకం

## కేటాయించిన విధులపై పూర్తి అవగాహన ఉండాలి : శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్

రాయచోటి, మేజర్‌న్యూస్: సాధారణ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ ప్రక్రియలో పిఓ, ఏపీఓలు, సెక్టొరల్ అధికారుల పాత్ర ఎంతో కీలకమని, కేటాయించిన విధులపై పూర్తి అవగాహన ఉండాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ పిఓలు, ఏపీఓలు, సెక్టార్ అధికారులను ఆదేశించారు. సోమవారం రాయచోటి డైట్ స్కూల్‌లో రాయచోటి శాసనసభ రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో రంగస్వామి ఆధ్వర్యంలో రాయచోటి నియోజకవర్గం పిఓలు, ఏపీఓలు, సెక్టోరల్ అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎన్నికల కోసం నియమించిన పిఓలు, ఏపీఓలు, సెక్టార్ అధికారులు, రూట్ ఆఫీసర్లు శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని, వారికి కేటాయించిన విధులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్నికల నిర్వహణలో శిక్షణా కార్యక్రమాలు అత్యంత ముఖ్యమని ఎన్నికల్లో పిఓలు, ఏపీఓల పాత్ర ఎంతో కీలకమన్నారు. శిక్షణలో అందించే ప్రతి అంశంపై పూర్తి స్పష్టతతో తెలుసుకొని ఉండాలన్నారు. ఏవైనా సందేహాలు ఉంటే శిక్షణలో మాస్టర్ ట్రైనర్ లను అడిగి సందేహ నివృత్తి చేసుకోవాలని చెప్పారు. సజావుగా శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా కేటాయించిన విధులను




నిర్వర్తించాలని కలెక్టరు, జిల్లా ఎన్నికల అధికారి పేర్కొన్నారు. అనంతరం రాయచోటి శాసనసభ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో రంగస్వామి మాట్లాడుతూ నియోజకవర్గానికి సంబంధించి కేటాయించబడిన పిఓ, ఏపిఓలు, సెక్టోరల్ అధికారులకు ఎన్నికల విధులపై రెండు రోజులు పాటు శిక్షణ అందించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా నేడు మొదటి దశలో మొదటి బ్యాచ్ కు శిక్షణ ఇవ్వడం జరుగుతోందని, రేపు రెండవ బ్యాచ్ కు శిక్షణ ఇస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిఓలు, ఏపీఓలు, సెక్టోరల్ అధికారులు, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు బాసటగా నిలిచిన జగనన్న పాలన

### వైసీపీ ప్రచారానికి కదిలిన జనం



రాజుపాళెం, మేజర్‌న్యూస్: గడచిన కాలంలో జగనన్న పరిపాలన చూశారు ఆయన అందించిన సంక్షేమ పథకాలు పేదల పాలిట వరముల నిలిచాయని ప్రొద్దుటూరు ఎమ్మెల్యే సోదరుడు రాచమల్లు కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం సాయంత్రం తొండలదిన్నె గ్రామంలో రాచమల్లు కిరణ్ కుమార్ రెడ్డి ఆయన తనయుడు రాఘవేంద్ర రెడ్డి, రాష్ట్ర ఆప్కాబ్ చైర్మన్ మల్లెల ఝాన్సీ రాణి, వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డిలకు మండల వైసీపీ కన్వీనర్ గుద్దేటి రాజారాంరెడ్డి ఆయన సతీమణి ఎంపిటిసి సభ్యురాలు సుభాషిణి ఘన స్వాగతం పలికారు. పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు ప్రజలు తరలిరాగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. జగనన్న ప్రభుత్వంలో పేదలకు పెద్ద ఎత్తున అందించిన సంక్షేమ పథకాలు వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు అందించిన పింఛన్లు ప్రజల గుండెల్లో నిలిచిపోయాయి అన్నారు. మళ్లీ ఇలాంటి ప్రయోజనాలు పొందాలంటే మళ్లీ జగనన్న ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి ఎంపీ అవినాష్ రెడ్డి లను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు అందుకోసం కుటుంబంలోని ప్రతి ఓటు ఫ్యాను గుర్తుపై వేయాలని రాచమల్లు కిరణ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో జెడ్పిటిసి సభ్యురాలు జీరెడ్డి అంజనికుమారి సచివాలయ కన్వీనర్ వెలవలి శేఖర్ రెడ్డి యువ నాయకుడు గౌతమ్ రెడ్డి కొండారెడ్డి బలరామిరెడ్డి రమణారెడ్డి శివ నాగిరెడ్డి జ్ఞానానందం తదితరులతో పాటు గ్రామంలోని వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## దనపల్లి టమోటా మార్కెట్లో ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య



మదనపల్లి, మేజర్‌న్యూస్: మదనపల్లె టమాటా మార్కెట్లో ఓ వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న విషాదకర సంఘటన సోమవారం ఉదయం కలకలం రేపింది. ఇందుకు సంబంధించి మదనపల్లి రెండవ పట్టణ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. నీరు గట్టు వారి పల్లెకు చెందిన కృష్ణప్ప (55) మదనపల్లె టమోటా మార్కెట్లో పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో రోజు మాదిరిగానే సోమవారం ఉదయం మార్కెట్‌కు వెళ్లిన కృష్ణప్పకు ఏం కష్టం వచ్చిందో ఏమో... అక్కడి మార్కెట్ యార్డులోని మండి వద్ద తాడుతో ఉరేసుకున్నాడు. స్థానికులు గుర్తించి వెంటనే రెండో పట్టణ పోలీసులకు సమాచారం అందించారు. ఎస్సై వెంకట సుబ్బయ్య, ఏఎస్ఐ రమణ ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. పంచనామ నిర్వహించి పోస్టు మార్టం కోసం మృతదేహాన్ని జిల్లా ఆసుపత్రికి తరలించారు. మృతురాలి భార్య ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## వైయస్సార్సీపి నియంత పాలనను అంతం చెయ్యండి

### సైకిల్ మద్దతిస్తున్న కమలానికి ఓటు వేయండి



బద్వేల్,మేజర్‌న్యూస్ : అప్రజాసామ్మిక స్థానిక విధానాలతో నియంతలను తలపిస్తున్న వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి పాలనను అంతమొందించి ప్రజాస్వామ్య విలువలకు ప్రజా సంక్షేమము, అభివృద్ధికి బాటలు వేసే కొత్త పాలనకు ప్రజలు ఓటు వేసి ఆశీర్వదించాలని టిడిపి మాజీ ఎమ్మెల్యే విజయమ్మ అన్నారు. సోమవారం పట్టణంలోని సురేంద్రనగర్‌లో ఆమె ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికార పార్టీ దౌర్జన్యాలకు విసిగిపోయిన టిడిపి జనసేన బిజెపి కూటమి అభ్యర్థిగా బరిలో నిలిచిన బొజ్జ రోషన్నకు మద్దతిస్తూ పెద్దఎత్తున తమ విలువైన ఓటుతో ఆయనకు మద్దతు తెలపాలని విజయమ్మ కోరారు. టీడీపీ పార్టీ మద్దతుతో కమలం గుర్తు తరఫున పోటీ చేస్తున్న బొజ్జ రోషన్నను తెలుగుదేశం పార్టీ అభిమానులు జనసేన కార్యకర్తలు తమ అభ్యర్థిగా భావించి కూటమికి విజయం చేకూర్చాలని విజయమ్మ కోరారు. కూటమి అభ్యర్థిగా నిలిచిన బొజ్జ రోషన్న భార్య అరుణమ్మతో కలిసి మాజీ టిడిపి ఎమ్మెల్యే విజయమ్మ నిర్వహించిన ఈ ప్రచారానికి స్థానికుల నుండి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో బద్వేలు మున్సిపాలిటీ టిడిపి అధ్యక్షుడు వెంగళరెడ్డి, మాజీ మండల అధ్యక్షురాలు ఊట్ల సరోజినమ్మ, ఊట్ల సుబ్బరామయ్య వెంకటసుబ్బయ్య, మురా తోటి సత్యబాబు, రామయ్య, సింగరయ్య టిడిపి నాయకులు కార్యకర్తలు జనసేన కార్యకర్తలు. బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు అగ్నిమాపక సేవలు వినియోగించుకోవాలి



ములకలచెరువు, మేజర్‌న్యూస్ : మొలకలచెరువు మండల కేంద్రంలోని పిటీఎం రోడ్డు, టమోటా మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో సోమవారం అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా గ్యాస్ ప్రమాదాలు జరిగినప్పుడు ఎలాంటి జాగ్రత్తలు పాటించాలని విషయంపై కరపత్రాలు పంచుతూ అవగా హన కల్పించారు. ప్రతి ఒక్కరు అగ్నిమాపక సేవలు వినియోగించుకోవాలని అగ్నిమాపక లీడింగ్ ఫైర్ మ్యాన్ కృష్ణయ్య అన్నారు. అనంతరం గ్యాస్ ప్రమా దాలపై డేమో చేసి చూపించారు. ఇళ్లలో ఎలక్ట్రికల్ పెర్స్ జరగకుండా ఐఎస్ఐ ఎలక్ట్రికల్ వైరింగ్ పరికాలను ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది గణేష్కుమార్, వీరభద్ర రెడ్డి, చలపతి, బి మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాల పట్ల అవగాహన



మైదుకూరు, మేజర్‌న్యూస్: అగ్నిమాపక వారోత్సవాలు సందర్భంగా రెండో రోజు కేంద్రాధికారి కేపీ వెంకటరమణ ఆధ్వర్యమున మైదుకూరు అగ్నిమాపక కేంద్రం నుండి ప్రజలకు కరపత్రాలు పంచుతూ వారికి అగ్ని ప్రమాదాల పట్ల అవగాహన కల్పిస్తూ పోరుమామిళ్ల, మార్కెట్ రోడ్డు రాయల కూడలి, బస్టాండ్ ప్రాంగణము చేరుకొని అక్కడున్న ప్రజలకు కరపత్రాలు పంచుతూ అగ్ని ప్రమాదల పట్ల అవగాహన కొరకు అగ్నిమాపక విన్యాసాలు చేసి ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది మరియు ప్రజలు పాల్గొన్నారు.

## వివేకా కేసులో ఇరికించే ప్రయత్నం చేయడం తగదు



కడప సిటి, మేజర్‌న్యూస్: గత నెల రోజులుగా వైఎస్ అవినాష్ రెడ్డి మీద తన తండ్రి దేవిరెడ్డి శంకర్‌రెడ్డిల మీద ఎలాంటి ఆధారాలు లేక పోయినా వివేకా నంద రెడ్డి హత్య కేసులో ఇరికించే ప్రయత్నం చేయడం తగదని దేవి రెడ్డి శంకర్ రెడ్డి కుమారుడు దేవి రెడ్డి చైతన్య రెడ్డి అన్నారు సోమవారం స్థానిక వైఎస్సార్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. హత్య జరిగిన రోజు నుంచి తమపై కుట్ర జరుగుతోందని చెప్పారు. దస్తగిరి స్టేట్‌మెంట్ తప్ప తమపై ఎలాంటి ఆధారం లేదని చెప్పారు గూగుల్ టేక్ అవుట్‌లో ఆధారం లేదన్నారు వైఎస్ సునీత, షర్మిల లు దస్తగిరి ఆరోపణలను కొనసాగిస్తున్నారని విమర్శించారు. దస్తగిరి అప్రూవర్‌గా మారడానికి పెద్ద కుట్ర జరిగిందని తెలిపారు స్టేట్ మెంట్ ఇచ్చిన తర్వాత దస్తగిరిని ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించారు దస్తగిరి యాంటిసిప్రిటీ బెయిల్ కు సిబిఐ అడ్డు చెప్పలేదని అన్నారు సిబిఐ, దస్తగిరి, సునీత కలిసి ముందే ఒప్పం దం చేసుకున్నారని చెప్పారు దస్తగిరి స్టేట్ మెంట్‌లో అపద్దాలు ఉన్నాయని, సిబిఐ ఆధారాలకు దస్తగిరి స్టేట్‌మెంట్‌కు చాలా తేడాలు ఉన్నాయని చెప్పారు.

## వెన్నుపోటు రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ చంద్రబాబు

మొదటిపేజీ తరువాయి

జల్లే ప్రయత్నం చెయ్యడంలో దిట్ట అని ఎద్దేవా చేశారు .వివేకా కుమార్తె సునీత చంద్రబాబు చేతిలో కీలుబొమ్మ లా మారి సొంత కుటుంబ సభ్యులైన దుష్ప్రచారం చేయడం మంచిది కాదని అన్నారు ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డిపై ఇటీవల ఓ సినిమాలో నీచంగా, అసభ్యకరంగా చిత్రీకరించడం చాలా దుర్మార్గం అన్నారు. ఇలా అపద్దాలను సృష్టించి వ్యక్తి గత ప్రతిష్టలను దెబ్బ తీసేలా సినిమా తీయడం మంచి పద్ధతి కాదన్నారు చిన్నప్పటి నుండి అవినాష్ అంటే ఏంటో అందరికి తెలుసన్నారు. 2019 లో ఎంపీ గా వైఎస్ అవినాష్ విజయం కోసం వైఎస్ వివేకా కృషి చేసారన్నారని గుర్తు చేశారు వాస్తవాలు పక్కదారి పట్టించి దుష్ప్రచారాన్ని ప్రజల్లోకి తీసుకుని పోవడం విడ్డూరమన్నారు వివేకా హత్యకేసును చంద్రబాబు రాజకీయాలకోసంవాడుకుంటున్నారని విమర్శించారు వైఎస్ కుటుంబాన్ని టార్గెట్ చేస్తూ చంద్రబాబు చేస్తున్న రాజకీయాల్లో బలయ్యారని చెప్పారు. రాజకీయ పోరాటం చేసేందుకు షర్మిల వచ్చారా, లేక వ్యక్తిగత ప్రయోజనాల కోసం వచ్చారో స్పష్టం చేయాలన్నారు చంద్రబాబు కు ఓటమి భయం పట్టుకుందని అందుకే లేని పోని విమర్శలు చేస్తున్నారని చెప్పారు, చంద్రబాబుకు ఉన్నంత క్రిమినల్ మైండ్ ఎవరికి లేదని మండిపడ్డారు. ఎమ్మెల్సీ గా వివేకాను ఓడించేందు కు కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాడన్నారు.ప్రజాస్వామ్యంలో చంద్రబాబు విలువలు లేని రాజకీయాలు చేస్తున్నాడని చెప్పారు.ఎన్నికల సమయానికి కొత్త వాళ్ళను పార్టీలోకి తెచ్చి కోట్ల రూపాయలు సంపాదించాడన్నారు.ఈ ఎన్నికల్లో 30 సీట్ల వరకు కోట్ల రూపాయలకు అమ్ముకున్నా డన్నారు విరుచుకుపడ్డారు ఈ సమావేశంలో మేయర్ సురేష్ బాబు, డాక్టర్ చైతన్య రెడ్డిలు పాల్గొన్నారు

# విజయం కోసం కుటుంబ సమేతంగా

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్: అరవ శ్రీధర్ ఈ పేరు నిన్న మొన్నటి వరకు రైల్వే కోడూరు నియోజకవర్గంలో అంతగా పరిచయం లేని పేరు. అయితే ఎప్పుడైతే ముక్కారూపానంద రెడ్డి టిడిపి ఇన్చార్జిగా బాధ్యతలు స్వీకరించారో ఆ సమయంలోనే శ్రీధర్ పేరు వెలుగులోకి వచ్చింది. రైల్వే కోడూరు నియోజకవర్గ కూటమి అభ్యర్థిగా అరవ శ్రీధర్ ను ప్రకటించడం వెనక ముక్కా కుటుంబం పాత్రే కీలకం. ముక్కా కుటుంబానికి అత్యంత నమ్మకస్తుడైన అరవ శ్రీధర్ విజయానికి ముక్కారూపానంద రెడ్డి కుటుంబం మొత్తం ప్రచారంలో దూసుకెళ్తూ రైల్వే కోడూరు నియోజకవర్గాన్ని చుట్టివేస్తున్నారు. ముక్కారూపానంద రెడ్డి ఒకవైపు, ముక్క సాయి వికాష్ రెడ్డి మరోవైపు, రూపానంద రెడ్డి సతీమణి మరోవైపు, అభ్యర్థి శ్రీధర్ మరోవైపు ఇలా ఒక్కొక్కరు ఒక్కో మండలంలో పర్యటిస్తూ ప్రచారాన్ని హోరెత్తిస్తూ కూటమి అభ్యర్థి గెలుపుకు తీవ్రంగా కృషి చేస్తున్నారు.



**తమ వాడి కోసం అండగా**

తమలో ఒకడిగా ఉన్న కూటమి అభ్యర్థిని గెలిపించుకునేందుకు తమ గెలుపు కంటే ఎక్కువగా శ్రమిస్తున్న ముక్క ఫ్యామిలీని చూసి పలువురు అభినందిస్తుంటే, ఆ అవకాశం మాకెందుకు రాలేదు అని మరికొందరు బాధపడుతున్నారు. తమ ప్రోత్సలంతో ఎన్నికల బరిలోకి దిగిన అభ్యర్థి గెలుపు కోసం రాత్రి పగలు అనే తేడా లేకుండా నియోజకవర్గం లోని అందరి నాయకులను, పార్టీలను కలుపుకొని పోతూ , మే 13వ తేదీ జరిగే పోలింగ్లో అనుకూల ఫలితాలు రాబట్టేందుకు ముక్కా కుటుంబం రైల్వే కోడూరులో కూటమి నాయకులతో కలిసి జోరుగా ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. తమ వాడి కోసం మీరు పడుతున్న శ్రమ మాత్రం అభినందనీయం.

**నియోజకవర్గ వ్యాప్తంగా జోరుగా ప్రచారం**

ముక్కా ఫ్యామిలీ నియోజకవర్గ వ్యాప్తంగా జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రచార బాధ్యతలతో పాటు గెలుపు బాధితులు కూడా తీసుకోవడంతో సోమవారం ముక్కారూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి ఓబులవారిపల్లి మండలంలో ప్రచారం నిర్వహించగా, ముక్కా రూపానంద రెడ్డి రైల్వే కోడూరు మండలంలో జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. అలాగే ఆయన తనయుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి చిట్వేలి పెనగలూరు మండలంలో ప్రచారాల నిర్వహిస్తూ, నాయకులను సమన్వయం చేసుకుంటూ ముందుకు దూసుకు వెళ్తున్నారు. ఎప్పటికప్పుడు నియోజకవర్గంలోని కూటమి నాయకులతో సమావేశం అవుతూ కూటమి అభ్యర్థిని గెలుపు తీరాలకు తీసుకువచ్చేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. అరవ శ్రీధర్ గెలుపు కోసం ముక్కా ఫ్యామిలీ మొత్తం చేస్తున్న ప్రచారం చూస్తుంటే శ్రీధర్ మాత్రం అదృష్టవంతుడే అని చెప్పాలి.

**కూటమి అభ్యర్థి గెలుపు ఖాయం: రూపానంద రెడ్డి**

రైల్వే కోడూరు నియోజకవర్గం లో కూటమి అభ్యర్థి గెలుపు ఖాయమని, ఇప్పటికే ప్రభుత్వం పై ఉన్న వ్యతిరేకత, ప్రజల్లో కూటమి పార్టీలపై ఉన్న అనుకూలతతో ఎక్కడికి వెళ్లినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, అలాగే పెద్ద ఎత్తున అధికార పార్టీ నుండి ప్రతిపక్ష పార్టీల వైపు వలసలు జోరుగా ఉన్నాయని, రానున్న రోజుల్లో మరింతగా ప్రజల్లోకి అధికార పార్టీ వైఫల్యాలను తీసుకువెళ్లి రైల్వే కోడూరులో కూటమి అభ్యర్థి గెలుపు ఖాయం చేస్తామని, ఎట్టి పరిస్థితుల్లోనూ రైల్వే కోడూరు నియోజకవర్గంలో గెలిచి తమపై నమ్మకం ఉంచిన పార్టీ పెద్దలకు బహుమతిగా అందిస్తామని ఆయన తెలియజేశారు.

# వరద ప్రచారానికి ప్రజల నీరాజనం

**పర్లపాడులో అడుగడుగున ఘన స్వాగతం**



రాజుపాళెం,మేజర్న్యూస్: ప్రొద్దుటూరు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డికి సోమవారం సాయంత్రం పర్లపాడు గ్రామంలో ప్రజలు బ్రహ్మ రథం పట్టారు. ఆ గ్రామానికి చెందిన మాజీ జెడ్పిటిసి సభ్యుడు మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో అడుగడుగునా వరదరాజుల రెడ్డికి ఆ యా కాలనీ ప్రజలు ఘన స్వాగతం పలికారు. టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి వరదరాజుల రెడ్డి ఆయన తనయుడు నంద్యాల కొండారెడ్డి పై పూల వర్షం కురిపించారు. తెలుగుదేశం పార్టీకి తిరుగులేని మెజార్టీ తీసుకొస్తామని ఆ గ్రామ నాయకులు కార్యకర్తలు కదం తొక్కారు. ముందుగా గ్రామప్రారంభంలో గ్రామ దేవత అంకాలమ్మకు ప్రత్యేక పూజలు అనంతరం ప్రచారం ప్రారంభమైంది. సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి వరదరాజుల రెడ్డి ఎంపీ అభ్యర్థి భూపేష్‌రెడ్డిలను భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారంలో ఓటర్లను కోరారు. పేద బడుగు బలహీన వర్గాలకు మేలు జరగాలంటే చంద్రబాబు నాయుడు తోనే సాధ్యపడుతుందన్నారు. టిడిపి మేనిఫెస్టోలో పేర్కొన్న అన్ని సంక్షేమ పథకాలు అభివృద్ధి ప్రజల ముంగిట ఉంటుందన్నారు. ఈప్రచార కార్యక్రమంలో ప్రొద్దుటూరు బీసీ నేత చల్ల రాజగోపాల్‌యాదవ్, ఈవి సుధాకర్ రెడ్డి, ముక్తియార్, టిడిపి నేతలు పురుషోత్తం రెడ్డి, కొర్రపాడు రామచంద్ర రెడ్డి, రామమోహన్ రెడ్డి, కొట్టాల జగన్‌మోహన్‌రెడ్డి వెంకటేశ్వర రెడ్డి ప్రతాపరెడ్డితో పాటు పెద్ద ఎత్తున టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధే వైఎస్సార్సీపి ధ్యేయం



వేంపల్లె మేజర్ న్యూస్: ప్రజాసంక్షేమం, రాష్ట్రాభివృద్దే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ధ్యేయమని వైఎస్ఆర్సిపి నాయకులు నాయకుడు వైఎస్ యువరాజ్ రెడ్డి, మాజీ శాసన మండలి డిప్యూటీ చైర్మన్ సతీష్ కుమార్ రెడ్డి, జడ్పీటీసీ రవికుమార్ రెడ్డి, మండల కన్వీనర్ చంద్ర ఓబుల్ రెడ్డి, జేసిఎస్ కన్వీనర్ శ్రీనివాసులు, ఎంపీపీ లక్ష్మీ గాయత్రి లు పేర్కొన్నారు. సోమవారం మండలంలోని అయ్యవారిపల్లి, అలవలపాడు పంచాయతీ పరిధిలోని చెర్లోపల్లి, ఎస్సీ కాలనీ, బీసీ కాలనీ లలో స్థానిక నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఇంటింటికీ తిరిగి వైకాపా ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల కరపత్రాలను అందజేసి ఫ్యాన్ గుర్తుకు ఎమ్మెల్యే, ఎంపీకీ రెండు ఓట్లు వేయాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడచిన ఐదేళ్లలో వైకాపా పాలనలో ప్రజలందరూ చాలా సంతోషంగా ఉన్నారన్నారు. సీఎం వైఎస్ జగన్ నాడు-నేడు కార్యక్రమం ద్వారా విద్య, వైద్య సదుపాయాలను మెరుగుపరిచి విప్లవాత్మకమైన మార్పులెన్నో తెచ్చారన్నారు. అదే సంక్షేమం కొనసాగాలన్నా సిఎం జగన్, ఎంపి అవినాష్ రెడ్డి లకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా సిఎం వైఎస్ జగన్ తోనే సాధ్యమన్నారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. గత ప్రభుత్వ పాలనలో చంద్రబాబు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని విమర్శించారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో అయ్యవారిపల్లి సర్పంచ్లులు పావని రామగంగిరెడ్డి, గజ్జల లక్ష్మమ్మ, ఉప సర్పంచ్ బైయపురెడ్డి, వైస్ ఎంపీపీ గజ్జల రవణమ్మ , సివిల్ సప్లయ్ డైరెక్టర్ షబ్బీర్ వలి, మాజీ సర్పంచులు ప్రసాద్ రెడ్డి, పాలేటిరెడ్డి, ఉత్తయ్య, రవిశంకర్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, శేఖర్ రెడ్డి లతో పాటు పలువురు వైకాపా నేతలు పాల్గొన్నారు.

# మాధవరం పోడు క్షత్రియులు తెలుగుదేశంలో చేరిక



రైల్వే కోడూరు, మేజర్న్యూస్ : రైల్వేకోడూరు మండలంలోని మాధవరం పోడు ఎస్ కొత్తపల్లి జానకిపురం గ్రామానికి చెందిన వందలాది మంది టిడిపి ఇన్చార్జి ముక్కారూపానంద రెడ్డి ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ పై అభిమానంతో పూర్తిస్థాయిలో టిడిపి పార్టీలోకి చేరుతున్నట్లు వారు తెలిపారు ముఖ్యంగా టిడిపి ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి ముక్కారూపానంద రెడ్డికి ఆదరణ లభిస్తుందని గ్రామస్తులు తెలిపారు అదేవిధంగా రానున్న రోజుల్లో టిడిపి అభ్యర్థిని గెలిపించుకొని వైసిపి ఆగడాలను కార్యకర్తమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంచిరాజు రామ రాజు, సభాపతి, ముని చందర్ రాజు, సుబ్రహ్మణ్యం రాజు, దక్షిరాజు గంగ రాజు, ఎన్ఎస్ఆర్, తిప్పన రాజశేఖర్, చంద్ర, లక్కిరెడ్డి, రామచంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా పార్టీ విడి తెలుగుదేశం పార్టీ లోకి వలసల జోరు

సిద్ధవటం ,మేజర్ న్యూస్ : మండలంలో వైకాపా నుండి టిడిపిలోకి వలసల జోరు సోమవారం సిద్ధవటం మాజీ మార్కెట్ చైర్మన్ సయ్యద్ జవహర్ భాష వైకాపా పార్టీ వీడి రాజంపేట నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి సుగవాసి బాల సుబ్రహ్మణ్యం సమక్షంలో పార్టీ కండువా వేసుకున్నారు. ఆయన వెంట సింగిల్ విండో డైరెక్టర్ సయ్యద్ ఖాజాపీర్ ,రాష్ట్ర బీసీ ఐక్యవేదిక సంఘర్షణ సమితి కార్యదర్శి గోనెపల్లె సిద్దయ్య, జిల్లా వికలాంగుల అధ్యక్షుడు బత్తిన వెంకటయ్య, మండల బీసీ సెల్ కార్యదర్శి అయ్యవారియ్య, ముస్లిం మైనారిటీ సోదరులు టైలర్ మస్తాన్, బాబ్జి కాకర్ల ప్రతాప్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి సుబ్బరామిరెడ్డి నర్సారెడ్డి లక్ష్మిరెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి ఓబుల రెడ్డి తదితరులు పార్టీలో చేరారు. గ్రామ గ్రామాన తిరుగుతూ పార్టీ పూర్వ వైభవం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగల్ బింటో అధ్యక్షులు జ్యోతి జగదీశ్వర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మోహన్ రెడ్డి , మాజీ మార్కెట్ చైర్మన్ మల్లు సంజీవరెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ దశరథ నాయుడు, మాజీ మండల ప్రెసిడెంట్ నరసింహారెడ్డి, మాజీ సింగల్ డైరెక్టర్ బాలిరెడ్డి, మాజీ సర్పంచ్ సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

# వైసీపీ పాలనలో లబ్ది పొంది వుంటేనే ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయండి

**వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు**



ప్రొద్దుటూరు మేజర్న్యూస్: వైసీపీ పాలనలో లబ్ది పొంది వుంటేనే ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని గోపవరం పంచాయతీ ప్రజలకు ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి సూచించారు. సోమవారం మండల పరిధిలోని గోపవరం గ్రామపంచాయతీలోని ద్వారకా నగర్, కాల్వకట్ట వీధి ప్రాంతాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గోపవరం గ్రామపంచాయతీ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డికి సుస్వాగతం పలికారు. ద్వారకా నగర్, కాల్వకట్ట ప్రాం తాలలో ప్రతి గడపను తొక్కి జగనన్న అందించిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రొద్దుటూరు తాను చేసిన అభివృద్ధిని వ్యక్తిగతంగా సహాయపడిన విధానాన్ని వివరిస్తూ ప్రతి ఒక్క ఓటరుని ఎమ్మెల్యేగా తనకు మరొకసారి, ఎంపీ అభ్యర్థిగా వైఎస్ అవినాష్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, ఆర్సీపిఏ మెంబర్ కాకర్ల నాగశేషారెడ్డి, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి లక్కిరెడ్డి పవన్ రెడ్డి, స్థానిక నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి, వార్డు మెంబర్ కేశవ, ఎంపిటిసి దస్తగిరి రెడ్డి, సర్పంచ్ మోష, మాజీ సర్పంచ్ దేవి ప్రసాద్ రెడ్డి, ఎంపిటిసి ఓబయ్య, మేరీ ఆదినారాయణ రెడ్డి, మధు, వెంకటరాముడు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు

సిద్ధవటం, మేజర్న్యూస్: సిద్ధవటం మండలం పెద్దపల్లి గ్రామపం చాయతీ కడప చెన్నై రహదారి జేఎంజే కాలేజీ సమీపాన ఉన్న శ్రీ లక్ష్మీనరసింహ దేవస్థానం నందు నేడు సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా రాజంపేట తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఇంటింటికి తిరిగి తెలుగుదేశం పార్టీ అమలుపరిచే సంక్షేమ పథకాలు తెలియజేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రతినిధి తుర్ర ప్రతాప్ నాయుడు రాష్ట్ర బీసీ సెల్ కార్య నిర్వహణ కార్యదర్శి శ్రీనివాసులు నాయుడు, తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులు హరి ప్రసాద్, పోలు సుబ్బారెడ్డి, పార్టీ సీనియర్ చెంచయ్య నాయుడు, ఉప సర్పంచ్ ప్రతినిధి నరసింహారెడ్డి, రాజంపేట నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కృష్ణ యాదవ్ పాల్గొన్నారు.

## జగన్ కోలుకోవాలని మల్లెలమ్మకు పూజలు



ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సంపూర్ణ ఆరోగ్యంతో వుండాలని కోరుతూ సోమవారం ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు స్థానిక గోపవరం పంచాయతీలోని మల్లెలమ్మ దేవస్థానం నందు 101 టెంకాయలతో పూజ నిర్వహించారు. అనంతరం వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి మాట్లాడుతూ వైసీపీ అధినేత, సీఎం జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం ఆయనపై రాయితో దాడి చేసిన నేపథ్యంలో ఆయనకు ఇటువంటి ప్రమాదాలు జరగకుండా ఆరోగ్యంగా ఉండాలని ఈ పూజ నిర్వహించామన్నారు. ప్రజాభిమానం, దేవుని దయ ఆయన మీద వుండటం వలనే ఆయనకు పెను ప్రమాదం తప్పిందన్నారు.

## జాతీయ కీటక జనిత వ్యాధులపై నియంత్రణ కార్యక్రమం



పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల మండలం టేకురుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని పోరుమామిళ్ల సచివాలయం 4, ప్రాంతములోని చిధానందనగర్‌లో ఆశా కార్యకర్తలద్వారా ఇంటింటి సర్వే నిర్వహించి ఫీవర్ సర్వే మరియూ లార్వా సర్వే నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో భాగంగా జాతీయ కీటక జనిత వ్యాధులపై వైద్య సిబ్బంది కి, ఆశా కార్యకర్తలకు, మరియూ గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని మలేరియా సబ్ యూనిట్ అధికారి టి.నరసింహా రెడ్డి చేపట్టారు. అంటు వ్యాధులు, వ్యక్తి గత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్ర త, దోమలార్వా నియం త్రణ, డెంగు మలేరియా, చికున్ గున్య, ఫైలేరియా జబ్బులగురించి ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రజలు దోమల పట్ల తగు జాగ్రత్తలు పాటించాలని, దోమ కాటునుండి రక్షించుకోవడం కోసం దోమ తెరలు వాడాలని ఇంటి పరి సరాలు పరిశుభ్రముగా పెట్టుకోవాలని మలేరియా సబ్ యూనిట్ అధికారి నరసింహారెడ్డి ఆరోగ్య విద్యద్వారా తెలిపారు. వైద్య సిబ్బంది, యమ్ యల్ హెచ్‌పీలు, ఏఎన్ఎం లు ఆశా కార్య కర్తలు ప్రతి శుక్రవారం, ఫ్రైడే డ్రై డే, కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి దోమ లార్వా పరీక్ష లు చేసి లార్వా వున్న తొట్లు, స్లంపులు, ఓవర్ హెడ్ నీటి ట్యాంకులు శుభ్రం చేసుకోని ఒక గంట తర్వాత నీళ్లు పట్టుకోమని ప్రజల కు చెప్పాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రఘురాములు, పంచాయతి ఈవోపీఆర్డి వెంకటసుబ్బయ్య, సెక్రటరీ రామసుబ్బయ్య, ఏఎన్ఎం, ప్రసన్న లక్ష్మీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీటెక్ విద్యార్థిని అనుమానాస్పద మృతి



రాజంపేట మేజర్‌న్యూస్: బోయినపల్లిలోని అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్న రేణుక (18) అనే విద్యార్థిని సోమవారం హాస్టల్లో ఉరి వేసుకొని అనుమానాస్పదంగా మృతి చెందిన ఘటన రాజంపేటలో కలకలం రేపింది. రేణుక మధ్యాహ్నం భోజనం తర్వాత తన గది లోకి వెళ్లి తలుపు వేసుకొని ఉరి వేసుకుని మృతి చెందినట్లు ప్రాథమికంగా పోలీసులు నిర్ధారించారు. మృతు రాలు సొంత ఊరు నంద్యాల. ఆమె తల్లి భాగ్యలక్ష్మి, తండ్రి ఆర్టీసీ డ్రైవర్ ప్రసాద్‌రావు. రూరల్ పోలీసులు జరిగిన సంఘటనను తల్లిదండ్రులకు సమాచారం అందజేసి, వారు రాగానే పూర్తి వివరాలు తెలిసే అవకాశం ఉం దని రూరల్ సీఐ మంజునాథ రెడ్డి తెలియజేశారు.

# కాంగ్రెస్ పార్టీకి పెరుగుతున్న ప్రజాదరణ

### విజయ జ్యోతి గెలుపు ఖాయం-తులసి రెడ్డి



పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ : తల్లి లాంటి కాంగ్రెస్ పార్టీని ప్రజలు రోజు రోజుకు ఆదరించడం ఎక్కువైతుందని ఆ నమ్మకంతోనే బద్వేల్ నియోజకవర్గం లోని కాంగ్రెస్ అభ్యర్థి విజయ జ్యోతి గెలుపు ఖాయం అని రాష్ట్ర పిసిసి చైర్మెన్ తులసి రెడ్డి అన్నారు. పోరుమామిళ్ల పట్టణంలోని అన్వర్ హాస్పిటల్ ఆవర ణంలో విలేకరుల సమావేశంలో తులసి రెడ్డి మాట్లాడుతూ! రాష్ట్రంలో కాంగ్రె స్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలకు అందుబాటు ఉండే 9 పథకాలు తీసుకు రావడం జరుగుతుందని ఆయన అన్నారు. ఒకటి రాష్ట్రంలో రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తామని, పది సంవత్సరాలు ప్రత్యేక హోదా ఇస్తామని, మూడవది మహిళలకు వంట గ్యాస్ ధర 500 వరకు సిలిండర్ రేటు, నాలుగు ఐదు లక్షల రూపాయలతో ఇళ్లు అందిస్తామని, ఆరు యువతి యువకులకు లక్షల 50 వేలు ఉద్యోగాలు, ప్రతి ఇంటిలో ఒకరు లేదా ఇద్దరు కి నాలుగు వేల రూపాయలు పింఛన్ అందిస్తామని , వికలాంగులకు ఇంటి వద్దే పింఛన్ పంపిణీ చేస్తామని., కుటుంబానికి ఆసరాగా ప్రతి మహిళకు 8500 పెద్ద కొడుకుగా అందిస్తామన్నారు. కర్ణాటక రాష్ట్రంలో ఐదు పథకాలతో అధికారంలోకి రావడం జరిగిందనీ ఆరు పథకాలతో తెలంగాణలో రావడం జరిగిందనీ ఆంధ్రప్రదేశ్లో 9 పథకాలతో అధికారంలోకి రావడం ఖాయమని ఆయన అన్నారు. అభ్యర్థి విజయ జ్యోతి మాట్లాడుతూ రాష్ట్రంలో కేంద్రంలో, కాంగ్రెస్ పార్టీ అవసరం చాలా ఉందని, బద్వేల్ నియోజకవర్గంలో తనకు, కడప షర్మిల గారికి ఓటు వేసి గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు అన్వర్, సీపీఐ నాయకులు, పిడుగు మస్తాన్, రవికుమార్, కేశవ వీరయ్య సిపిఎం నాయకులు భైరవ ,కాంగ్రెస్ నాయకులు శామీర్ శ్రీను,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### చిత్రలేఖనంలో
## శ్రీ చక్ర విద్యార్థి ప్రతిభ



రాజంపేట మేజర్‌న్యూస్: నేటి ఆధునిక యుగంలో ప్రతి విద్యార్థి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకొని ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని మాజీ మంత్రివర్యులు సరస్వతమ్మ విద్యార్థులకు సూచించారు. ఈ నెల 4వ తేదీన జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, ఉపన్యాసం పోటీలు నిర్వహించారు. పట్టణ కేంద్రంలోని శ్రీ చక్ర హైస్కూల్లో 8 వ తరగతి చదువుతున్న కొమ్మినేని ఆనందకృష్ణ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రశంసా పత్రాన్ని, బహుమతిని అందుకున్నారు. వీరితోపాటు మరి కొంతమంది విద్యా ర్థులకు ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు అంబేద్కర్ జయంతి వారో త్సవాల్లో భాగంగా ఆదివారం పట్టణ కేంద్రంలోని జిఎంసి కళ్యాణ మండ పంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా బహుమతు లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి వర్యులు సరస్వతమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బడు గు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ చేసిన కృషి మరుగు లేనిది అన్నారు. అనంతరం వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు, ఈ కార్యక్రమంలో ఎస్సీ బాలుర సంక్షేమ అధికారి రామాంజనేయులు, మండల విద్యాశాఖ అధికారి సుబ్బరాయుడు, రాజన్న, రవి, చక్రధర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మదనపల్లిలో వై.ఎస్.షర్మిల రెడ్డి ఏపీ న్యాయయాత్రను జయప్రదం చేయండి

### కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్లెల పవన్ కుమార్



మదనపల్లె, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిలరెడ్డి మంగళవారం మదనపల్లిలో తలపెట్టిన ఏపీ న్యాయయాత్ర పర్యట నను విజయవంతం చేయాలని మదనపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, మల్లెల ఫౌండేషన్ వ్యవస్థాపకులు మల్లెల పవన్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక నిమ్మనపల్లి సర్కిల్ నందు గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ మంగళవారం మధ్యాహ్నం 3.30 గంటలకు పీలేరు నియోజ కవర్గంలో న్యాయయాత్ర ముగించుకొని మదనపల్లికి చేరుకొంటారని వెల్లడిం చారు. సిటీయం మీదుగా ఆరోగ్యవరం, ఆర్టీసీ బస్టాండ్, టౌన్ బ్యాంకు సర్కిల్ నుండి బెంగుళూరు బస్టాండుకి చేరుకొని అక్కడ నుండే వాహనం పైనుండి ప్రసంగిస్తారన్నారు. కావున షర్మిల న్యాయ యాత్రకు కుల,మత,రాజకీయాలకు అతీతంగా పెద్దఎత్తున ప్రజలు తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా కూటమి తరపన సిపిఐ,సిపియం,ఆమ్ అద్మీ పార్టీ నుండి పార్టీ నాయకులు,కార్యకర్తలు,పెద్దఎత్తున తరలి రావాల న్నారు. సీపీయం నాయకులు శ్రీనివాసులు మాట్లాడుతూ ఇండియా కూటమి లో వామపక్ష పార్టీల మరియు ఆమ్ ఆద్మీ పార్టీ కలసి మదనపల్లి నియోజ కవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మల్లెల పవన్ కుమార్ రెడ్డికి మద్దతుగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిల రెడ్డి న్యాయయాత్రను విజయవంతం చేయడంలో తాము కీలకపాత్ర పోషిస్తామన్నారు. సీపీఐ నాయకులు శివారెడ్డి మాట్లాడుతూ మదనపల్లిలో సేవా కార్యక్రమాలతో సుపరిచితులైన మల్లెల పవన్ కుమార్ రెడ్డి గెలుపునకు అందరూ కలసి వస్తారన్నారు. రాష్ట్రానికి హోదా, ప్యాకేజి ఇవ్వకుండా, ప్రాజెక్టులకు నిధులు ఇవ్వని రాష్ట్ర ప్రయోజ నాలు కాల రాసిన పార్టీలను సాగనంపాలని కొరారు. ఇండియా కూటమి వస్తేనే విద్యార్థులకు స్కాలర్షిప్స్,రైతులు పండించే పంటలకు ఎంఎస్పికి చట్ట బద్ధత ఉద్యోగాల భర్తీ ఇండియా కూటమి ద్వారానే జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మురళి, జి.కృష్ణమూర్తి, మాధవ్, సురేంద్ర రెడ్డి, లక్ష్మిపతితోపాటు పలువురు పాల్గొన్నారు.

## ఘనంగా సీతారామయ్య విగ్రహ ప్రతిష్ట



పెనగలూరు, మేజర్ న్యూస్ : పెనగలూరు మండలంలోని సింగారెడ్డి పల్లె గ్రామపంచాయతీలో కంబాలకుంట బీసీ కాలనీ నందు శ్రీ సీతారామ లక్ష్మణ స్వామి వారి విగ్రహ ప్రతిష్ట అంగరంగ వైభోగంగా నిర్వహించారు. అనంతరం స్వామి వారి కళ్యాణ మహోత్సవం వేద పండితులు మంగళ వాయిద్యాల మధ్య నిర్వహించారు. ఆలయ ధర్మకర్త నల్లిపోయిన వెంకటసుబ్బయ్య,ఆయన సతీమణి వరలక్ష్మి మరియు శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి విగ్రహ దాత సింగారెడ్డి పల్లి మాజీ సర్పంచ్ మారం రెడ్డి ఈశ్వరమ్మ భర్త మారం రెడ్డి లక్ష్మీనరసయ్య వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిపించినట్లు గ్రామస్తులు తెలిపారు. అనంతరం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తరలి రావడం జరిగినది అనంతరం రాత్రి 10 గంటలకు బీసీ కాలనీ వీధులలో స్వామివారు ఊరేగింపు నిర్వహించబడనని గ్రామస్తులు తెలిపారు .ఉత్సవ విగ్రహాలను చింతకాయ పల్లి గ్రామానికి చెందిన తిక్క జయరాం, వెంకట లక్ష్మమ్మ, తిక్క మల్లికార్జున, లక్ష్మీదేవి దేవాలయానికి అందజేసినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమానికి గ్రామంలోని పెద్దలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగినది.